సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 5, అక్టోబర్ 2024
8 పేజీలు

## అశ్వరావుపేటలో కలెక్టర్ విస్తృత పర్యటన



3లో



మూడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 1065.13 కేజీల గంజాయి దాహనం

# రూ. 4 కోట్ల గంజాయి దగ్ధం

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) - ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ఏఓబీ నుంచి తెలంగాణ, కర్ణాకట, మహారాష్ట్ర, తమిళనాడు,గోవా రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాలకు సరపరా అవుతున్న గంజాయిని తీసుక వెళ్లాలంటే వయా ఖమ్మం, భద్రాచలం మీదుగా వెళ్లాల్సిందే.ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల ఎక్సైజ్ అధికారులు, ఎస్టీఎఫ్, డీటీఎఫ్ టీమ్‌లు కలిసి పట్టుకున్న గంజాయిని ఉన్నతాధికారుల అదేశాల మేరకు దగ్ధం చేశారు.ఖమ్మంలో గంజాయిని, రంగారెడ్డి జిల్లాలో రూ.1.87 కోట్ల విలువ చేసే మద్యాన్ని ధ్వంసం చేశారు. భద్రాది కొత్తగూడెం జిల్లాలోని మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని 1065.13 కేజీల గంజాయిని శుకవ్రారం దగ్ధం చేశారు.

2వ పేజీలో...



సింగభూపాలెం చెరువు అభివృద్ధిపై

# ప్రత్యేక దృష్టి సారించాం

- చెరువు సుందరీకరణ, అభివృద్ధికి రూ.8.50కోట్లు మంజూరు
- ప్రతి ఎకరానికి పంట నీరు అందిస్తాం
- సీతారామ ప్రాజెక్టు నీళ్లు నియోజకవర్గ రైతులకు అందించాల్సిందే
- చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో కూనంనేని

సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)- సింగభూపాలెం చెరువు అభివృద్ధికి, సుందరీకరణ కోసం రూ 8.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువులో ప్రభుత్వం నుండి వంద శాతం ఉచితంగా ఒక లక్ష చేప పిల్లలను వారి చేతుల మీదగా చెరువులో వదిలారు.

2వ పేజీలో...



# మహిళపై కత్తితో దాడి

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) : ఓ మహిళపై కత్తితో దాడి జరిగిన ఘటన శుక్రవారం మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... ఖమ్మం వైరా ప్రధాన రహదారిలోని తుమ్మలపల్లి క్రాస్ రోడ్డు వద్ద కావిటి రామకృష్ణ ఆయన సతీమణి ఉదయలక్ష్మి రహదారి పక్కనే ఓ ఇల్లు అద్దెకు తీసుకొని స్వీట్ షాప్ నిర్వహిస్తున్నారు. స్వీట్ షాప్ కి ఎదురుగా ప్రధాన రహదారికి పక్కనే అదే గ్రామానికి చెందిన ఓ వ్యాపారి నాలుగు చక్రాల బండి పై పూల వ్యాపారం చేస్తున్నాడు.

2వ పేజీలో...

# పైలెట్ ప్రోగ్రాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే జారే

పగడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచన



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రక్రియకు మండల పరిధిలోని అల్లిపల్లి గ్రామం ఎంపిక కాగా శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పైలెట్ ప్రోగ్రాం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పటేల్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులు ఆదేశించారు.

2వ పేజీలో...

# అశ్వరావుపేటలో కలెక్టర్ విస్తృత పర్యటన




**అశ్వరావుపేట,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లో కలెక్టర్ జితేష్ బి పాటిల్ శుక్రవారం పర్యటించారు. ఏరియా హాస్పిటల్ ని పరిశీలించిన కలెక్టర్ మౌలిక వసతులపై సిబ్బందికి సూచనలు చేశారు. స్థానిక వ్యవసాయ కళాశాల సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు బోధన తో పాటుగా రైతాంగానికి కూడా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కళాశాల సిబ్బంది కి సూచిస్తూ, తక్కువ కాలంలో పంట చేతికి వచ్చే కూరగాయల మేలు జాతి విత్తనాలు, మొక్కలు రైతులకు అందించే ఏర్పాటు చేయాలని, వాటికి నిధులు కల్పిస్తానన్నారు. ఇటీవల క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం దమ్మపేట, ముల్కలపల్లి మండలాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, డిజిటల్ కార్డు స్పెషల్ ఆఫీసర్ సుమ తో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కోల్ట్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల వేతనాలను పెంచాల

**డిమాండ్ నోటీసును అందజేసిన ఐఎఫ్టియు నాయకులు**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** కోల్ట్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఐఎఫ్టియు ఆధ్వర్యంలోటిప్పర్ అసోసియేషన్ యాజమాన్యానికి డిమాండ్ నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి రాసుద్దీన్ మాట్లాడుతూ కే. ఓ.సి నుండి వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ కార్మికుల వేతనాలను పెంచాలని గతంలో అనేకసార్లు యాజమాన్యానికి వినతిపత్రం అందజేసినప్పటికీ స్పందించలేదన్నారు. చాలీచాలని జీతాలతో టిప్పర్ కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెండు ఐ ఎఫ్ టి యు అనుబంధ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం టిప్పర్ యాజమాన్య అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయినటువంటి ఆదిత్య నరసింహారావు, వెంకటేశ్వరరావులకు డిమాండ్ నోటీసులను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్రావు, నాయకులు డి.నూనెశ్వరరావు, బానోతులాలు, తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)–** మండల పరిధిలో పగిడేరు గ్రామం పూనెంవారి గుంపుకి చెందిన సోలం నాగేశ్వరావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం నాగేశ్వరావుని పరామర్శించి ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం చేసారు. ఈ కార్యక్రమంలోమణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి, మాజీ సర్పంచ్ తాటి బిక్షం , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిఈకి సమ్మె నోటీస్ అందజేసిన సిఐటియు నాయకులు



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)–** డబ్ల్యు టి పి 40ఎం ఎల్ డి రథం గుట్ట మిషన్ భగీరథ కార్మికులు నాలుగు నెలల వేతనాల కోసం గత 32 రోజుల నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం అధికారులు స్పందించడం లేదని సిఐటియు నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ క్రమంలో ఈనెల 5వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నామని డి ఈ కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి సతీష్ అధ్యక్షులు పాయం నాగరాజు కోశాధికారి పాయం అనిల్,ఉపాధ్యక్షులు ఇరుపా లక్ష్మణ్, సైదులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు కమిటీ సభ్యులు ఎంవి నాగభూషణం, కార్మికులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో గోనెల రాజా కుమార్తె అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మందలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతనేని ప్రసాద్, సాయల నరసింహారావు లు సమస్యను స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లగా వైద్యానికి అవసరం అయ్యే రూ 8500 లను మంజూరు చేయించి శుక్రవారం బాధితురాలు నివాసంలో కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎల్ ఓ సి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావు గంగాధర్ రావు, చిన్న శెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, పర్వతనేని ప్రసాద్, సాయిల నరసింహారావు, దొడ్డా భాస్కరరావు, షఫీ, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాయాత్రలు విద్యార్థులలో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందిస్తాయి..

**ఇస్రోను సందర్శించిన ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు**

**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉండేటి ఆనంద్ కుమార్**




**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్న్యూస్) –** విద్యాయాత్రలు చేయటం వలన విద్యార్థులకు వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించడంతోపాటు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (మండల విద్యాశాఖ అధికారి) ఉండేటి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాలోని ఇస్రో ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఇస్రో డైరెక్టర్ అనుమతితో ఉపగ్రహాల ప్రయోగ లాంచ్ పాడ్ల, మాస్టర్ కంట్రోల్ సెంటర్ లాంచ్, కంట్రోల్ సెంటర్ మ్యూజియంను సందర్శించి శాస్త్రవేత్తల సహాయంతో ఉపగ్రహాలు ఎలా కక్షిలోకి పంపుతారు, చంద్రయాన్ గగనయాన్లకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పులికాట్ సరస్సు ను సందర్శించి ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి అనుమతితో పాఠశాలలోని 9,10వ తరగతి చదువుతున్న 24 మంది విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది 11 మంది ఇస్రోను సందర్శించారన్నారు. విహారయాత్ర పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## రాబోయే రోజుల్లో సింగభూపాలెం ప్రాజెక్టుకు మహర్దశ

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**




**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్) –** రాబోయే రోజుల్లో సింగభూపాలెం ప్రాజెక్టుకు మహర్ధశ ఖాయమని, మండల రూపురేఖలు మారి పర్యటక పరంగా అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. శుక్రవారం సింగభూపాలెం చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతు భద్రాద్రి జిల్లాలో అన్ని వనరులున్నపటికి వాటిని మనం అనుభవించే పరిస్థితి లేదని, ఇదే క్రమంలో సీతారామసాగర్ ప్రాజెక్టు నీళ్లు జిల్లాకు రాని సమయంలో పలువురు నాయకులు, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి సీతారామ సాగర్ ప్రాజెక్టు నీళ్లు సింగభూపాలెం తరలించడంతో పాటుగా, ప్రాజెక్టుకు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి రూ 8.5 కోట్ల నిధులు మంజూరు చేయించి సుజాతనగర్ మండల అభివృద్ధి కోసం చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, ఐరిగేషన్ అధికారులు, ఎమ్మార్వో, ఎంపిడిఓ తదితర మండలం అధికారులు పాల్గొన్నారు.

## తమ హక్కులు సాధించుకున్న జిసిసి కార్మికులు

**జిసిసి కార్మికుల పక్షాన పోరాడింది సిఐటియు...**

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం బి నర్సారెడ్డి..**

**సిఐటియు ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల వేతన ఒప్పందం..**



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)–** తమ హక్కులు పోరాటాల ద్వారా జిసి కార్మికులు సాధించుకున్నారని సిఐటియు పట్టణ కన్వీనర్ బాల నర్సారెడ్డి అన్నారు. జిసిసి కార్మికుల సమస్యలపై సిఐటియు ఎన్నో పోరాటాలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం జిసిసి హమాలీ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి తమ వేతన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంలో జరుపుకున్న విజయోత్సవాల్లో భాగంగా పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ జిసిసి కార్మికులు గత అనేక సంవత్సరాలుగా ఎన్నో పోరాటాల ఫలితమే కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ,సౌకర్యం కల్పించబడిందని , పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కోసం అనేకసార్లు ధర్నాలు నిరసనలు నిరాహార దీక్షలు చేసిన ఫలితంగా ఈనెల 3తేదీ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయంలో వేతన ఒప్పందం కుదిరిందని, ఒప్పందంలో భాగంగా అందరి కార్మికులకు ఎగుమతి దిగుమతి క్వింటాకు రూ 3 పెంచి ,బోనస్ , స్వీట్ బాక్స్, పేపర్స్కు నెలకు వెయ్యి రూపాయలు వేతన పెంచి యూనిఫామ్ కుట్టు కూలి తదితర డిమాండ్లు, సాధించుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి హమాలి నాయకులు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, లోకేష్ ,ముక్తేశ్వరరావు, శేషు, కుమారు, తదితరులు పాల్గొన్నారు

## ఎంబిబిఎస్ విద్యార్థినిని సన్మానించిన నవ చైతన్య యువజన సంఘం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** గుండాల మండలం పాలగూడెం గ్రామానికి చెందిన వజ్జ వీర కుమారి వైద్య విద్య ఎంబిబిఎస్ లో సీటు సంపాదించడం గర్వకారణమని పట్టుదలతో చదివి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని వక్తలు ఆకాంక్షించారు. ఎంబిబిఎస్ పూర్తయ్యే వరకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మారుమూల ప్రాంతమైన గుండాల మండలంలో యువత నైపుణ్యాన్ని వెలికితీయడానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డం లాలయ్య, అజ్జు, సంతోష్, సతీష్, సునీల్ ,వినయ్, సతీష్, నర్సింహులు, ప్రశాంత్, మహేష్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్ లోని ఓ కిరాణా దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత గుట్కా ప్యాకెట్లను పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎట్టి బాలరాజు అనే వ్యాపారి గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచినట్లు అందిన పక్కా సమాచారం మేరకు ఎస్ఐ పోగుల సురేష్, సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు రూ.19వేల విలువైన గుట్కా ప్యాకెట్లు లభ్యం కాగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ం

## పది రూపాయల బిల్లలపై అపోహలున వద్దు

### రుద్రంపూర్ ఎస్బిఐ మేనేజర్ సూరాడ ఈశ్వరరావు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** పది రూపాయల బిల్లులపై అపోహలు వద్దని రుద్రంపూర్ మేనేజర్ సూరాడ ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం రీజియన్ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు పది రూపాయల బిల్లలపై ఖాతాదారులకు వర్తక వ్యాపారులకు ,చిరు వ్యాపారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాపారస్తులు కానీ చిల్లర వర్తక వ్యాపారులు గాని రూ 10 ల బిల్లలు ఎవరైనా ఇస్తే తిరస్కరించవద్దని వాటిని వాడాల్సిందిగా తెలిపారు. అదేవిధంగా బ్యాంకులో సైతం కాయిన్స్ ని డిపాజిట్ సైతం చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వెంకన్న , క్యాషియర్ శశి ప్రీతం, అకౌంటెంట్ వరుణ్ , సాయి ,బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఈనెల 20న హైదరాబాదులో టియూసిఐలో ఐఎఫ్టియూ యూనియన్ విలీన సభ




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచలోని కేజీబీవీ హాస్టల్ లో ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు అనుబంధం) ఆధ్వర్యంలో ఈ నెల 20 తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియాలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ను విలీనం చేసేసభను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) యూనియన్ 1978 అస్సాం రాష్ట్రంలోని గౌహతి పట్టణంలో కార్మిక వర్గ సమస్యల కోసం ఐఎఫ్టియు ఆవిర్భవించిందన్నారు. సుమారు గడచిన ఐదు దశాబ్దాలుగా సంఘటిత రంగంలో, అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు వారి శ్రమకు తగ్గిన ఫలితం దక్కాలని సుదీర్ఘంగా ఎన్నో అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందన్నారు. ఇప్పటికీ అదేవిధంగా కార్మికుల పక్షాన వారి హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాడటంలో ముందువరుసలో ఉంటుందని అన్నారు. దేశంలో అధికారం చేపట్టినటువంటి బిజెపి ప్రభుత్వం అండదండలతో బడా కార్పొరేట్ కంపెనీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కార్మిక శ్రమను దోచుకుంటూ పెట్రేగిపోతున్నటువంటి ఇలాంటి తరుణంలో సామాజిక బాధ్యతతో విప్లవకర ట్రేడ్ యూనియన్లు ఐక్యతగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందులో భాగంగానే దేశ వ్యాప్తంగా 16రాష్ట్రాల్లో సంఘటిత రంగంలో గానీ అసంఘటిత రంగంలోగానీ బలమైన కార్మిక సంఘంగా ఉన్నటువంటి టియుసిఐ(ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) యూనియన్ లో విలీనం చేయడానికి ఐఎఫ్టియు, టియుసి ఐకమిటీలు గత రెండు సంవత్సరాల కాలంగా పలు దఫాలుగా చర్చలు నిర్వహించి చివరగా టియుసిఐ లో ఐఎఫ్టియుయూనియన్ విలీనం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 20వ తారీఖునహైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు కమిటీల ఆధ్వర్యంలో విలీన సభ నిర్వహించుకొని ఇక ముందునుండి కార్మికులకు కష్టజీవులకు అండగా టియుసిఐ యూనియన్ పేరుతో ఉద్యమాలు నిర్వహించాలని అందుకోసం జరిగేసభను జిల్లాలోని సంఘటిత రంగ, అసంఘటితరంగా కార్మిక వర్గం మొత్తం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షులు వేల్పుల రమేష్, కే జీ బీ వీ నాన్ టీచింగ్ ,వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు మీనా, లక్ష్మి, అచ్చమ్మ, రజిత, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

### రూ.6లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే కూనంనేని

### మున్సిపల్ కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటాం - కూనంనేని



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** విధి నిర్వహణలో విద్యుత్ ప్రమాదానికి గురైన మున్సిపల్ కార్మికుడు దుర్గ ప్రసాదుకు, అవగాహనా లోపంతో దోమలమందు త్రాగి మృతిచెందిన బత్తుల ఓదెమ్మ కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని ఆదేశాలతో మున్సిపల్ శాఖ నుంచి ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఇరువురికి రూ.3 లక్షల చొప్పున రూ.6లక్షల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మున్సిపల్ శాఖ, గ్రామ పంచాయతి శాఖలో పని చేస్తున్న కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని తెలిపారు. కార్మికులకు కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, కార్మికులు ప్రమాదాల భారిన పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు పాటించాలని, కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగినా అధికారులే బాధ్యత వహించాల్సివుంటుందని హెచ్చరించారు. నిత్యం పర్యవేక్షణతో మున్సిపల్, గ్రామపంచాయతీల్లో పనులు జరిగేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్ పర్సార్ కాపు సీతా లక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం. శ్రీ సీతారామచంద్ర స్వామివారి సన్నిధిలో కొలువుతీరి ఉన్న శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారికి నేటి నుండి ఘనంగా శ్రీదేవి శ్రీ రామాయణ పారాయణ శరన్నవరాత్రి ఉత్సవాలుప్రారంభం అయ్యాయి.తొలిరోజు అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అష్టలక్ష్మి అలంకరణలు,సామూహిక కుంకుమార్చనలతో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిలక్ష్మి అలంకారం పురస్కరించుకుని అయోధ్యకాండ పారాయణం చేశారు.ఆదిలక్ష్మి అలంకారం విశిష్టత.. లక్ష్మ అంటే గుర్తు అని అర్థం.భగవంతుని గుర్తించడానికి ప్రధాన లక్షణమే అమ్మకు లక్ష్మీ అని పేరు.వేద వేదాంతాలలో కీర్తించబడిన భగవంతుని తత్వాన్ని లక్ష్మీ అమ్మ ద్వారానే గుర్తించడంతో అమ్మకు లక్ష్మీ అని పేరు సార్థకమైంది.అలా భగవంతుని గుర్తించడానికి ఆలంబమైన లక్ష్మీ తత్వాన్నే ఆదిలక్ష్మి అంటారు.ఈమె చతుర్భుజాలతో రెండు చేతులతో పద్మాలను ధరించి వరద అభయ హస్తాలతో విరాజిల్లుతుంది.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ముద్ద పప్పు బతుకమ్మ సంబురాలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** బతుకమ్మ సంబురాల్లో భాగంగా టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం ఆవరణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ముద్ద పప్పు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ సూపర్వైజర్స్, టీచర్లతో కలిసి బతుకమ్మలకు పూజలు నిర్వహించి బొడ్డెమ్మలు వేసి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మంగతార, సూపర్వైజర్లు కైలీదబేగం, లక్ష్మి, నిర్మల, రమణ, అనురాధ, కొమరం యశోద, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన భార్గవికి అభినందనలు వెల్లువ...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

గత నాలుగు సంత్సరాలుగా పనిచేసి బదిలీపై వెళ్లిన తుళ్లూరు.భార్గవికి వీడ్కోలు కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ముంచేత్తారు.మండలం పరిధిలోని చిన్నగోపతి గ్రామంలో గ్రామ కార్యదర్శి గా పని చేసిన భార్గవి ఇటీవల పెనుబల్లి మండలానికి బదిలీపై వెళ్లారు.నిర్వహించిన వీడ్కోలు,సన్మాన కార్యక్రమంలో పలువురు మాజీ ప్రతినిధులు,గ్రామ పెద్దలు హాజరై కార్యదర్శిగా పని చేసిన సమయంలో అందరిని కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం,ప్రజా ప్రయోజనాల అవసరాల పనులు పై దృష్టి పెట్టి పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేశారని కొనియాడారు.ఉద్యోగ ధర్మంలో బదిలీలు,ప్రమోషన్,విరమణ అనేవి ప్రతి ఉద్యోగి జీవితంలో ఉండేవని,పనిచేసిన ప్రాతంలో అందరితో మమేకమై పనిచేసిన అధికారులు ప్రజల హృదయలలో ఎల్లప్పుడూ ఉంటారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం బదిలీపై వెళ్లిన భార్గవిని శాలువలు కప్పి గణంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి శ్రీ విద్య,సోసైటీ డైరెక్టర్ పోట్లపల్లి.శ్రీనివాసరావు,మాజీ సర్పంచులు జిల్లా.మహేష్,పోట్లపలి ౹౹.జీడియ్య, మాజీఎంపిటిసి బూర.ప్రసాద్,ఉపసర్పంచ్ దేరంగుల. లక్ష్మయ్య,గ్రామ పెద్దలు బోయినపల్లి.శ్రీనివాసరావు, పగడాల.మధు,ద ౕనుకు.వేలాద్రి, సామాజిక కార్యకర్తలు పగడాల.నగేష్,కోవిన్ని.శంకర్ రావు,బుర్రి. కొండయ్య,కోవిన్ని.నాగేశ్వరావు,బుర్రి.గోపయ్య,దేవసహాయం,విఠల్ రావు,సవల్ల.నాగమణి,గ్రామపంచాయతీ సిబ్బంది రత్నాకర్, రామకృష్ణ,వెంకటేష్,వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు.



# గుంపెళ్ళగూడెంలో ఎర్రబెల్లి సీతమ్మకు ఘనంగా నివాళులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్4)మండల పరిధిలోని గుంపెళ్ళగూడెం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎర్రబెల్లి లక్ష్మయ్య తల్లి గారైన ఎర్రబెల్లి సీతమ్మ వయోభారంతో మరణించగా ఆమె మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర సీనియర్ నాయకులు తుమ్మోజు రామ్మూర్తి, పొట్లకాయల రమేష్, గుర్రం వెంకన్న పూలమాలవేసి నివాళులర్పించారు. గుంపెల్లగూడెంలో సిపిఎం పెరుగుదలలో మహిళలను పొడగడంలో ఎర్రబెల్లి సీతమ్మ పాత్ర గణనీయమైనదని కూలిపోరాటాల్లో, కులవ్యవక్ష వ్యతిరేక పోరాటాలలో ఆమె చూపిన చొరవ చేసిన పోరాటం అమోఘమని కడవరకు ఎర్రజెండా నీడన ప్రజా సమస్యలపై నిత్యం పనిచేశారని అందుకే సీతమ్మ జీవితం ధన్యమని కొనియాడారు.ఆమె మాత్రమే కమ్యూనిస్టుగా జీవించడమే కాక తమ కుటుంబాన్ని మొత్తాన్ని పార్టీ లో కొనసాగేట్లు చేయడం ఆమె దక్షతకి, అంకితభావానికి నిదర్శనమని కె నరేంద్ర పేర్కొన్నారు.నివాళులర్పించిన వాళ్ళు సొసైటీ ఉపాధ్యక్షుడు మంగీలాల్, సిపిఎం గుంపెల్లగూడ శాఖ కార్యదర్శి ఎర్రబెల్లి సతీష్, సంగు నాగేశ్వరరావు,వి రమణ, సీతమ్మ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# చింతల మల్లయ్యకు నివాలర్పించిన టిడిపి శ్రేణులు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

పెద్దమునగాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతల.మల్లయ్య(70) మృత దేహానికి టిడిపి పార్టీ శ్రేణులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆరోగ్యంగా ఉన్న చింతల.మల్లయ్య రోజులగానే రాత్రిపూట భోజనం చేసి పడుకున్న తనను శుక్రవారం తెల్లవారుజామున భార్య మందలించగా ఏమి సమదానంచెప్పక పోవడంతో అనుమానం వచ్చి దగ్గరకు వెళ్లి గమనిచగా తన ఒళ్ళంతా చల్లబడి ఉండటంతో మల్లయ్య మృతి చెందినట్లు గుర్తించారు.విషయం తెలుసుకున్న టిడిపి మండల,జిల్లా నాయకులు గ్రామానికి చేరుకొని మల్లయ్య బౌతికాయనిపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.మల్లయ్య కు టిడిపి పార్టీ అంటే ఎంతో అభిమానమని గ్రామంలో పార్టీలు ఎంతో మంది మారిన తను నిబద్ధతతగా, నిజాయితీతో కార్యకర్తగా,మండల నాయకుడిగా పనిచేసిన వ్యక్తి మరణించటం పార్టీకి ఎంతో నష్టమని మండలాధ్యక్షులు తాత.సుధాకర్ రావు అన్నారు.మృతుని భార్య రుక్మిణి,కూతురు, మల్లయ్య వారసులు పిల్లలను ఓదార్చారు. టిడిపి పార్టీ తరుపున తన కుటుంబానికి ప్రగాఢ సంతాపా,సానుభూతి తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో గ్రామం మాజీ సర్పంచ్ పరికపల్లి.శ్రీను,టీడీపీ పార్టీ శ్రేణులు దామ.శ్రీను ,బండారు.భాస్కర్,చింతల.ముత్తయ్య, మురళి,గోవర్ధన్ ,చింతనిప్పు.సత్యం,సవల్ల.నరసింహారావు,పాపిరెడ్డి,లాలయ్య,మద్దిని.వెంకటయ్య,భాస్కర్,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కురుమాసంఘం నాయకులు మల్లయ్య అంతక్రియలలో పాల్గొన్నారు.

# పూలను దైవంగా పూజించే సంస్కృతి మనది

## – విశ్వశాంతిలో బతుకమ్మ సంబరాలు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిభంబించే బతుకమ్మ సంబరాలు శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా జరిగాయి. మహిళా టీచర్లు, బాలికలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను శోభాయ మానంగా తయారు చేశారు. వాటికి గౌరీ పూజ అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ లయ బద్ధంగా కోలాట నృత్యం చేశారు. ఒక్కేసి పువ్వేసి చందమామ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాల తదితర బతుకమ్మ విశిష్టతను తెలిపే పాటలు ఆలోచింపజేశాయి. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మిగిలిన పండుగలకు పూలతో దేవుని పూజిస్తాము బతుకమ్మ పండుగ సందర్భంగా పూలనే దైవంగా భావించి పూజించే గొప్ప సంస్కృతి మనది అని పేర్కొన్నారు. అందుకే బతుకమ్మ వేడుకలకు పూల పండుగ, మహిళల పండుగ అని ప్రసిద్ధికెక్కిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ , ఉపాధ్యాయులు, విద్యార్థులు , వారి తల్లిదండ్రులు బతుకమ్మ వేడుకల్లో భాగంగా నిర్వహించిన కోలాట నృత్యంలో పాల్గొన్నారు. కోలాటం మాస్టర్ తరికమల్ల నరేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

# పసుపులేటిని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 4 :**

మండల పరిధి కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో ఉన్న విషయం పాటకులకు విదితమే అందులో భాగంగా వైద్యం కోసం ఖమ్మంలో గల ప్రముఖ వైద్యులు వేము గంగరాజు పసుపులేటి శ్రీనివాసరావుకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయనకు వైద్యం అందించారు అనంతరం తిరిగి పసుపులేటి శ్రీనివాసరావు తన నివాస గృహమైన కిష్టయ్య బంజరు గ్రామానికి వచ్చి గత నాలుగు రోజులు అవుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల గ్రామ నాయకులు ఏనుగు సత్యంబాబు హనుమాతండా మాజీ గ్రామ సర్పంచ్ ధారావత్ మోహన్ నాయక్ మచ్చా వెంకటేశ్వరరావు,కప్పల బంధం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల్ల కృష్ణారెడ్డి కల్లూరు పట్టణ యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట సుబ్బారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నూరు వెంకటేశ్వరరావు ప్రవీణ్ కుమార్ తదితరులు శ్రీనివాస్ నివాస గృహానికి వెళ్లి అతని పరామర్శించి శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితులను గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయనకు మనో ధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రాసకచ్చుల శ్రీనివాస్ కి నివాళులు అర్పించి వారికుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం

## –అందించిన మాజీ కార్పొరేటర్ తోటరామారావు



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 4 :-**

స్థానిక ఖమ్మం నగరంలో 48వ డివిజన్ సారధి నగర వాసి క్రీస్తు శేషులు రాసకచ్చుల శ్రీనివాస్ గుండెపోటుతో మరణి ంచటం జరిగింది. వారి మృతి కి తక్షణ సాయం కొరకు మనసున్న నాయకుడు మాజీ కార్పొరేటర్ తోట రామారావు 5000/- అందచేసి వారి ఔదార్యాన్ని తెలియచేసారు.. ఈ సందర్భంగా తోట రామారావు మాటాడుతూ ఖమ్మం నగరం సారధి నగర్ లో చనిపోయిన మా 48వ డివిజన్లో మరణాలు సంభవించడం చాలా బాధాకరంగా ఉం దని ఈ సందర్భంగా తోట రామారావు అన్నారు వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయం ఏమైనా ఉంటే తక్షణమే చెల్లించా లని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవి ధంగా డివిజన్లోని ప్రజలకు వైద్య సదుపాయాలు కూడా కల్పించి ప్రజల్ని ఆదుకోవాలని అన్నారు . కార్యక్రమం లో వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్,అజీజ్ బేగ్, నరసింహారావు, గుత్తి నవీన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.

# త్వరలో 'ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య పర్యవేక్షణలతో ఖమ్మం జిల్లాలోని ప్రముఖుల వ్యాసాలతో త్వరలో ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం పుస్తక సంకలనాన్ని తీసుకరానున్నట్లు కోర్ కమిటీ కన్వీనర్, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కోర్ కమిటీ ఏర్పడినట్లు తెలిపారు. కన్వీనర్గా వురిమళ్ల సునంద, సభ్యులుగా సయ్యద్ షఫీ, నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ ఉంటారని తెలిపారు. ఖమ్మం జిల్లా నైసర్గిక స్వరూపం, ప్రాచీన చరిత్ర, సంస్కృతి, జీవన విధానం, పర్యాటక ప్రదేశాలు, పురాతన దేవాలయాలు, సాగు, తాగునీటి వనరులు, వ్యవసాయం–అనుబంధ పరిశ్రమలు, అడవులు, పారిశ్రామీకరణ, విద్యా, వైద్య రంగం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జిల్లా పాత్ర, జిల్లా అభివృద్ధిలో రాజకీయ నాయుకుల పాత్ర, మహిళాభ్యుదయం, సాహిత్యాభివృద్ధి తదితర అంశాలపై ఈ పుస్తకంలో వ్యాసాలుంటాయని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని ప్రముఖులతో వర్క్షాప్ నిర్వహించనున్నట్లు సునంద తెలిపారు.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

## -ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి( కారేపల్లి అక్టోబర్0) మండల పరిధిలోని బొక్కల తండా గ్రామం నుండి వివిధ పార్టీల నుండి 70 కుటుంబాలు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్వర్యంలో వైరాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో చేరికలు జరిగాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,బానోత్ రామ్మూర్తినాయక్,మల్లెల నాగేశ్వరరావు, మండలనాయకులు హేమ్లు,తొగరు శ్రీను, యాకూబ్ అలి, మాజీ ఎంపిటిసి అజ్మీర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి మోక్షితనిధి ఫౌండేషన్ ఆసరా



**వైరా.సూర్యమేజర్ న్యూస్ః-**

నిరుపేద విద్యార్థినికి మోక్షిత నిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని శుక్రవారం మోక్షత నిధి కోచింగ్ సెంటర్లో సంస్థ చైర్మన్ శ్రీ రామోజీ ఉప్పల చారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వైరా పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెూంగార్డు తిరుమల దాసు రమేష్ కుమార్తె రజిత బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుండగా తన అవసరాల నిమిత్తం మొబైల్ ఫోన్ కావలసి ఉండగా మోక్షత నిది ఫౌండేషన్. నిధి యుపిఎస్సి సాఫ్ట్వేర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో 15 వేల విలువగల సెల్ ఫోను ను వైరా హెడ్ కానిస్టేబుల్ గని సిబ్బంది విజయ రావు బాల్య స్థానిక ఇనిస్టిట్యూట్లో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# మిషన్ భగీరథ కార్మికులు ఐ ఎన్ టి యు సిలో చేరిక

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండలంలో అన్ని గ్రామాలలో త్రాగునీటి సరఫరా పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం ఐఎన్ టి సి కార్మిక సంఘం మండల అధ్యక్షులు మేకల శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆ సంఘంలో చేరారు. ఆ సంఘంలో చేరిన వారిన వారిలో తొలికొండ కృష్ణారావు, కారుమంచి శ్రీను, కారుమంచి వెంకటేష్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు లు మాట్లాడుతూ... మిషన్ భగీరథ పథకంలో పని చేస్తున్న కార్మికులు ఐఎన్టీయూసీ లో చేరడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరు నోముల మాజీ సర్పంచ్ ములకారపు రవి, ఐఎన్టియుసి సంఘం రాష్ట్ర బాధ్యులు తలారి రాములు, వేల్పుల అనంతరాములు, అనుబోతు బాలకృష్ణ, కోపూరి నాగేశ్వరరావు, కంచపోగు ఉపేందర్, కారుమంచి ప్రసాద్, తొలికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన షాదీఖానా నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ఎమ్మెల్యే మట్టా రాగమయి
### - కబరస్థాన్ ఏర్పాటుకు త్వరలో స్థలం కేటాయింపు
### - పాఠశాల, ఆసుపత్రుల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత
### - చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న షాదీఖానా నిర్మాణ సమస్య పరిష్కారం
### -షాదీఖానా భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎమ్మెల్యే

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్అక్టోబర్ 4 :**



పట్టణంలో పెండింగ్ లో ఉన్న షాదీఖానా నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎమ్మెల్యే అన్నారు.శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు పట్టణంలో నిర్మిస్తున్న షాదీఖానా భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సత్తుపల్లి ఎమ్మెల్యే డా మట్టా రాగమయితో కలిసి పరిశీలించారు. గోడల దశలో ఆగిపోయిన షాదీఖాన భవన నిర్మాణ పనులు ముందుకు సాగక, నిలిచిపోయి ఉండటానికి గల కారణాలను, అటవీశాఖతో ఉన్న స్థల వివాదం వివరా లను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదల కారణంగా షాదీఖానా భవన నిర్మాణ పనులు పరిశీలనకు రావడం ఆలస్యమైందని, ఆలస్యమైనప్పటికీ దృఢంగా పనిచేసే భావంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన షాదీఖానా భవన నిర్మాణ పనులు చేపట్టి రెండు, మూడు నెలల్లో పూర్తి చేయడం జరుగుతుందని నిధులకు ఎటువంటి కొరత లేదని భూ సమస్య కూడా రెండు మూడు రోజుల్లో సర్వే చేపట్టి పరిష్కరిస్తామని అన్నారు కబరస్థాన్ ఏర్పాటుకు కూడా త్వరలోనే భూములు గుర్తించి అందించడం జరుగుతుందని అన్నారు. షాదీఖానా కబరస్థాన్ వంటి మౌళిక వసతులు అందించడంతో పాటు వాటి నిర్వహణకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు స్థానిక ఎమ్మెల్యే ఆసుపత్రులు పాఠశాలల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, సత్తుపల్లి పరిధిలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు నిధులు కేటాయించడంతో పాటు అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు పరిశీలించాలని వచ్చిన మార్పును గమనించి పిల్లలను ప్రైవేటు బడులకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో చదివే పిల్లల తల్లులను భాగస్వామ్యం చేస్తూ మౌళిక వసతులు కల్పించామని ఉపాధ్యాయులు బోధించే విధానాన్ని మెరుగు పరిచామని పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచామని విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు పాఠ్యపుస్త కాలు నోట్ బుక్స్ అందిస్తున్నామని తెలిపారు.విద్యతోనే మనకు అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యంగా బాలికలకు విద్య అందించడం ద్వారా సమాజం బాగుప డుతుందని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా మట్టా రాగమయి మాట్లాడుతూ షాదీఖానా నిర్మాణ పనుల స్థల సమస్యను కలెక్టర్ పరిశీలించి పరిష్కారానికి అధికారు లకు ఆదేశాలు జారీ చేసిన ందుకు కృతజ్ఞతలు తెలిపారు.షాదీఖానాను బాగా నిర్మించి లోపల టైల్స్ ఫాల్ సీలింగ్ చేసి సాధ్యమైనంత వరకు అందంగా ఆకర్షిణీయంగా నిర్మిస్తామని అన్నారు కల్లూరులో ఉన్న పేద ముస్లిం సోదరులకు చాలా ఉపయోగపడే విధంగా షాదీఖానాను త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి కల్లూరు ఆర్డీఓ ఎల్ రాజేందర్ గౌడ్ తహసిల్దార్ పులి సాంబశివుడు, జంగం బాబ్జి ప్రసాద్ యం పీ డీ ఓ చంద్రశేఖర్, ఈ ఓ నందిశెట్టి నాగేశ్వరావు ఆర్ ఐ సుజాత తల్లాడ డిటి ఐసిడిఎస్ సిడిపిఓ అటవీ శాఖ అధికారులు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సమన్వయంగా పాలన

## -సిపిఎం నేత చలమాల విట్టల్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**




అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్ర వెనుకబాటు గురవుతుందని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు చలమల విట్టల్ రావు అన్నారు. శుక్రవారం ఉప్పల చిలక గ్రామంలో శాఖ మహాసభ మామిళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో విట్టల్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో సంక్షేమం విస్మరిస్తే ఆసమానతలు పెరిగి సమాజంలో అలజడలు జరుగుతాయన్నారు. అభివృద్ధి లేకుంటే సంక్షేమానికి నిధులు కొరత ఉంటుందన్నారు. రెండింటిని సమానంగా నిర్వర్తిస్తూ పాలన సాగాలన్నారు. అది సిపిఐ ఎం కేరళలో సుసాధ్యం చేస్తుందని కొనియాడారు. పాలకులకు ప్రజలు పోరాటాలతోనే చురకలు వేయాలన్నారు. కమ్యూనిస్టులు పాలకుల లోపాలను ఎత్తిచూపి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమల్లో జాప్యం జరుగుతుందని దీంతో ప్రజలు అసహనం పెరిగి పోరాటాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీని గత ప్రభుత్వం సాగదీసి తగిన మూల్యం చెల్లించుకుందని ఆ తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దని సూచించారు. రైతులకు రుణమాఫీ రైతు భరోసా విడుదల చేయాలని కొత్త రేషన్ కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలను త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కండ సత్యం, ప్రజాసంఘాల నాయకుడు చిరంజీవి, సభ్యులు బొమ్మ కంటి నాగేశ్వరరావు, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల చిలక నూతన కార్యదర్శిగా జొన్నలగడ్డ రమణయ్య, సహాయ కార్యదర్శిగా బొమ్మ కంటి నాగేశ్వరరావును నియమితులయ్యారు.

# సింగరేణి ప్రభావిత గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-సైలో బంకర్ కాలుష్య నియంత్రణకు పటిష్ట చర్యలు**

**-సింగరేణి ప్రభావిత ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి పర్యటించి, భూ నిర్వాసితుల సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య బ్యూరో /సత్తుపల్లి మేజర్ న్యూస్**



సింగరేణి ప్రభావిత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయితో కలిసి సత్తుపల్లి మండలం లోని సింగరేణి ప్రభావిత కిష్టారం గ్రామంలో పర్యటించి కాలుష్యం, బాంబు పేలుళ్ళు, వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు.సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన సైలో బంకర్ ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నీరు, వాయు, ఇతరత్రా కలుషితం అవుతున్నాయని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సింగరేణి భూ నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొంత మంది చేసే త్యాగాల కారణంగా అందరికీ లాభం లభిస్తున్నప్పటికీ, త్యాగాలు చేసిన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉంటుందని అన్నారు. సైలో బంకర్ నుంచి వచ్చే కాలుష్యాన్ని మరింత అరికట్టేందుకు సింగరేణి జీఏం తో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాలుష్య ప్రభావాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. బ్లాస్టింగ్, వర్షాల కారణంగా ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయని, వాటిని అక్కడే మళ్లీ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సింగరేణి జిఎం వద్ద ఇప్పటికే ఇండ్ల నిర్మాణం కోసం కొంత నిధులు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన నిధులను విడుదల చేయించి ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా అయ్యే విధంగా చూస్తామని అన్నారు. గ్రామాల్లో ఉండాల్సిన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలు, వైకుంఠ దామాలు, త్రాగునీటి సరఫరా, మొదలగు సౌకర్యాలు కల్పించాలని, ఆ దిశగా సింగరేణి సంస్థతో కలిసి పని చేస్తామని అన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల కోసం డిజిటల్ క్లాసు రూమ్, వంట గదులు, సోలార్ ప్యానెల్స్ మొదలగు సౌకర్యాలను వెంటనే కల్పించాలని అన్నారు. రాబోవు తరాలను ఆదుకునే బాధ్యత మనపై ఉన్నందున వీటిని వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి చేయగలిగే ప్రతి పని పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి మాట్లాడుతూ, ఓపెన్ కాస్ట్ మైనింగ్ వచ్చిన తర్వాత కిష్టారం గ్రామం ఎలా మారిందో మనందరం గమనించామని, ఇక్కడి పరిస్థితుల గురించి మేలు చేయడం కోసం వాగ్దానం చేశామని అన్నారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం ముఖ్యమైన ఉద్దేశంతో ఈ సమస్యను అసెంబ్లీలో లేవ నెత్తడం జరిగిందని, ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకు వెళ్లడం వల్ల కొన్ని చర్యలు తీసుకున్నారని అన్నారు. వర్షాకాలంలో చాలా ఇండ్లు దెబ్బ









తిన్నాయని, ప్రజలు ఇండ్లలో ఉండ లేని పరిస్థితి ఉందని, ప్రత్యేక సర్వే నిర్వహించి అందరికీ న్యాయం చేయా లని ఎమ్మెల్యే అన్నారు. సైలో బంకర్ ద్వారా కలిగే కాలుష్యాన్ని, అంబేద్కర్ నగర్, ఎస్సీ, బీసీ కాలనీలోని ఇండ్ల పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారని, సమస్యలను ప్రజలు కూడా నివేదిం చడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని న్యాయమైన పరిష్కారం వచ్చేలా చూడాలని, అప్పటి వరకు ప్రజలకు అండగా ఉండాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, సత్తుపల్లి తహసీల్దార్ యోగేశ్వర రావు, ఎంపిడిఓ చిన్న నాగేశ్వరరావు, సింగరేణి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# సౌరశక్తి పైలట్ ప్రాజెక్టుగా సిరిపురం గ్రామం

**- ఏ విధమైన ఆర్థిక భారం లేకుండా ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నట్లు వెల్లడి.**

**-ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక శక్తి కి ప్రోత్సహం**

**-సిరిపురం గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని పిలుపు**

**- రెడ్కో ఆధ్వర్యంలో సర్వే పూర్తి,- ఎన్పీడీసీఎల్ సీ.ఎం.డీ కర్నాటి వరుణ్ రెడ్డి**

**- సిరిపురం రైతు వేదిక లో సవరశక్తి అవగహన సదస్సు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**







బొగ్గు తదితర శిలాజా ఇంధనాల ద్వారా పర్యావరణనికి హాని కలగడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తుందని ఇలాంటి దుష్పరిణామాలు నివారించడానికి సౌర విద్యుత్ ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన సిరిపురం గ్రామస్థులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఎన్పీడీసీఎల్ సీ.ఎం.డీ కర్నాటి వరుణ్ రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్ర మార్క ఆదేశాముశారం మధిర నియోజకవర్గం లో పైలట్ ప్రాజెక్ట్ కింద సోలార్ మోడల్ గ్రామంగా సిరిపురం ను ఎంపిక చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని సిరిపురం గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్పీడీసీఎల్ సి.ఎం.డి కర్నాటి వరుణ్ రెడ్డి, టీజీ రెడ్ కో విసి%డ%ఎండి శ్రీమతి అనిలా వావిళ్ళ , ఖమ్మం ఎస్.ఈ ఏ .సురేందర్ , జి.యం ఐపీసీ మల్లికార్జున్, పంచాయితీ , వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిపురం గ్రామంలో దాదాపు 1039 గృహ వినియోగదారులు, 520 వ్యవసాయ వినియోగదారులు ఉన్నారని విద్యుత్ శాఖ , రెడ్కో ఆధ్వర్యంలో సర్వే లో తేలినట్లు వారు వివరించారు. ఈ సర్వేలో గృహ వినియోగదారుల సర్వే పూర్తి అయ్యిందని , వ్యవసాయ సర్వీసుల సర్వే సగం పూర్తి అయ్యినట్లు మిగతా సర్వీసుల సర్వే మరో మూడు రోజుల్లో పూర్తి అవుతుందన్నారు.ఈ సర్వీసుల వివరాలను పి.ఎం. సూర్య ఘర్ పోర్టల్ లో నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ లు, వ్యవసాయ పంపు సెట్ల కు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.వినియోగదారులకు ఏ విధమైన ఆర్థిక భారం లేకుండా ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నట్లు వారు తెలియజేశారు. సౌర ప్రాజెక్టు పూర్తయిన తర్వాత వినియోగదారులు మిగిలిన విద్యుత్తును డిస్కంకు విద్యుత్ సరఫరా చేయవచ్చని తద్వారా ఆదాయం లభిస్తుందని తద్వారా ఆర్థికప్రయోజనాలు , స్వయంసమృద్ధిగా దిశగా ఎదుగుతారన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక శక్తి ప్రోత్సహించడం, స్థానిక గ్రామస్థులకు ఆర్థిక ప్రయోజనాలను అందేలా చేయడం మరియు పర్యావరణ పరిరక్షణను సాకారం చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.

## ప్రముఖ న్యాయవాది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన మండల నేతలు

**-లాయర్ శ్రీనివాసరావుకు ఫోన్లో శుభాకాంక్షలు తెలిపిన ఐటీ కమిషనర్ జీవన్ లాల్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్04)మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్ రావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఇల్లందు కోర్టు బార్ అసోసియేషన్ హల్లో శాలువతో సన్మానించి,స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు ..

ఈసందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కమిషనర్ లావుడియా జీవన్ లాల్ గారు వారికి ఫోన్లో శుభాకాంక్షల తెలుపారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ అడపా పుల్లారావు,జీవన్ లాల్ యువ సేన నాయకులు అజ్మీరా వీరన్న,ఏ.ఐ. బి.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య రామ్ కిషోర్,కాటేపల్లి నవీన్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవి,దారవత్ చందు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురి వాహనదారుల లైసెన్స్‌లు రద్దు

**-నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే సీజ్**

**-పరిమితిని మించి ప్రయాణికులతో వాహనాలు నడపకండి**

**-మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు**

**-కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కే నరేష్**

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-**





అతివేగం ఇతరుల ప్రాణానికి హాని కలిగిస్తుందని, కొందరు వాహనదారులు నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నడుపుతూ ఇతర ప్రయాణదారులకు ప్రాణ సంకటాన్ని కల్పిస్తున్నారని, టాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన నలుగురి వాహనదారుల లైసెన్స్ లు రద్దు చేసినట్లు కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కే నరేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ, డిఎస్పి ఆదేశాల మేరకు కొత్తగూడెంలో పలు ప్రాంతాల్లో, రద్దీ ఉన్న ప్రదేశాల్లో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దీనిలో భాగంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలను, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని, పట్టుకొని పూర్తిస్థాయిలో వాహన పత్రాలను పరిశీలించి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారుల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు. అనంతరం వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహనా కల్పించి మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశామని, మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు కటువుగా అమలు చేస్తామని, జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ కు వాహనదారులు, ప్రజలు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వాహనదారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, యువతకు ట్రాఫిక్ అనుసరించు విధానాలపై అనేక అవగాహన సదస్సులుఏర్పాటు చేశామని తెలిపారు. అయిన కొందరు నిర్లక్ష్యం వహిస్తూ నిబంధనలను అతిక్రమిస్తూ రోడ్డు ప్రమాదాలలో వారి అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. ప్రధానంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలపై దృష్టి సారించామని, ఈ విషయంలో ప్రభుత్వ శాఖల ఉద్యోగులైన ఉపేక్షించేది లేదన్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రయాణించే వారికి అనేక నష్టాలు వాటిల్లుతున్నాయని ఈ విషయంలో ప్రయాణకులు తప్పకుండా పోలీస్ సూచనలు పాటించాలని సూచించారు. పాఠశాలలు విడిచే సమయంలో చిన్నారులు రోడ్డు దాటుతూ ఉంటారని ఆ సమయంలో యువత విచ్చలవిడిగా అతివేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటి వారిపై ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా అమలు చేసి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ కొత్తగూడెం ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 4 కోట్ల రూపాయల విలువ గల గంజాయి దగ్ధం

**-1611.947 కేజీల గంజాయి కాల్చివేత**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లా లోని నాలుగు పోలీస్ స్టేషన్ లోని గంజాయిని డిస్ట్రాయిడ్ చేశారు. ఖమ్మం ఎక్సైజ్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్లో పరిధిలో 1611.94 కిలోల గంజాయిని దగ్ధం చేశారు. ఖమ్మం జిల్లా ఐ ఎన్ టి సి కాంప్లెక్స్ లోని ప్రభుత్వ అనుమతి పొందిన ఏ. డబ్ల్యూ.ఎం. కన్సల్టింగ్ కేంద్రంలో అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ ఆధ్వర్యంలో గంజాయిని దగ్ధం చేశారు.దగ్ధం చేసిన గంజాయి విలువ రూ. 4 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.

## కలెక్టరేట్‌లో 3వ రోజు ఘనంగా బతుకమ్మ వేడుకలు.....










**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కలెక్టరేట్‌లో మూడవరోజు శుక్రవారం సాయంత్రం ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ శాఖల లోని అధికారులు, సిబ్బంది బతుకమ్మను పేర్చి పాలు, చక్కెర, పెసలు, సత్తుపిండి, బెల్లంతో నైవేద్యం సమర్పించి పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు వేడుకల్లో పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి, ఆట, పాటలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఇట్టి వేడుకల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. సుబ్బారావు, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. సైదులు, వైద్యాధికారులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద కుంటుంబాలకు ఆర్థిక చేయూత 'కళ్యాణలక్ష్మి'

**- పేదకుటుంబాల భాధ్యతను ప్రభుత్వం స్వీకరించడం అభినందనీయం**

**- ఇచ్చిన హామీకి కట్టుబడి రూ.100116 అమలు చేస్తున్న ప్రభుత్వం**

**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**-66మంది లబ్దిదారులకు రూ.66.07లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే**

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-**





ఆడపల్లలను కన్న పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం ఆర్థిక భరోసా అని, ఈ పథకంతో ఆడపిల్లలు సగౌరవంగా మెట్టింట్లో అడుగుపెడుతున్నారని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం క్రింది కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి ఎంపికైన 66 లబ్దిదారులకు రూ.66,07, 656ల విలువగల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో అయన మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరాగా నిలుస్తుందని, ఆడపిల్లల జీవితాలకు భరోసా కల్పిస్తోందన్నారు. లబ్దిదారులకు రూ.1,00,116లు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తోందని, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహ భాద్యతను ప్రభుత్వం స్వీకరించడం అభినందనీయమని అన్నారు. పథకం అమలులో సాంకేతిక లోపాలుంటే సరిచేసి త్వరితగతిన ఆర్థికచేయూత అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఛైర్ పర్సన్ కే సీతామహాలక్ష్మీ, తహశీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం వివరాలను పక్కాగా సేకరించాలి.....

**-అదనపు కలెక్టర్ డి. మధు సూదన్ నాయక్**

**-ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్**

**కూసుమంచి,సూర్య (మేజర్ న్యూస్)-**





ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపికైన గ్రామాలలో ప్రతి కుటుంబం వివరాలను సజావుగా సేకరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు.శుక్రవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ధర్మతండాలో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. సర్వే ద్వారా కుటుంబాల నుంచి సేకరిస్తున్న వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన సమాచారాన్ని పూర్తి స్థాయిలో కుటుంబం దగ్గర నుంచి సేకరించాలని, గ్రామంలో ఏ కుటుంబాన్ని విడిచిపెట్టకుండా ప్రతి ఒక్కరి వివరాలను పకడ్బందీగా సేకరించి నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న తహసిల్దార్

## - పులి సాంబశివుడు, - డిజిటల్ సర్వేకు ప్రజల సహకరించాలి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 4 :** తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయదలచిన డిజిటల్ కుటుంబ కార్డు సర్వేను తాహసిల్దార్ పులి సాంబశివుడు శుక్రవారం పరిశీలించారు.మండల పరిధిలోని వాచ్యానాయక్ తండా గ్రామంలో అధికారులు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్న నేపథ్యాన్ని ఆయన పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో ప్రతి ఇంటికి ఒక అధునాతన డిజిటల్ కుటుంబ కార్డు ఉండాలని తెలంగాణ రాష్ట్ర సర్కారు భావించిందని అట్టి కార్డు తప్పనిసరని అన్నారు ప్రయోగాత్మకంగా మండలం లోని వాచ్యానాయక్ తండా గ్రామం లో సర్వే చేపట్టడం జరుగుతుందని ఈ సర్వేకు ప్రజల సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఉదయం నుండి సాయంత్రం వరకు చేపట్టే సర్వేలో ప్రజలు అందుబాటులో ఉండి పూర్తి వివరాలు అధికారులకు తెలియజేయాలని సర్వే పూర్తి స్థాయిలో జరిగేందుకు ప్రతీ ఒక్కరూ బాగస్వాములు కావాలని అన్నారు ఎట్టి పరిస్థితుల్లో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సర్వే చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ డిప్యూటీ తాహసిల్దార్ జంగం బాబ్జి ప్రసాద్ ఆర్ ఐ సుజాత తల్లాడ ఆర్ ఐ పంతులు భూక్యా చందున్నాయక్ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పంచాయతీ సిబ్బంది ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం!

## - మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** ఎంపిడిఓ ఆఫీసు కామేపల్లి నందు మంచినీటి సహాయకుడు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగం గా నాలుగు రోజుల పాటు ప్రతి గ్రామ పంచాయితీ సిబ్బంది నుండి ఒకరికి మంచి నీటి నిర్వహణలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈరోజు నీటి నాణ్యతలో శిక్షణ ఇవ్వడం జరిగింది. నీటి ప్రాముఖ్యత, దాని వినియోగం, క్లోరినేషన్ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవీ మధుసూదన్, మిషన్ భగీరథ డి ఇ లు నరసింహ రావు, మురళీ కృష్ణ, ఎంపిడిఓ రవీందర్, ఎంపీఓ ప్రభాకర్, ఏ ఈ సతీష్, వసంత్, ట్రైనర్ రమ తదితరులు పాల్గొన్నారు

# మహిళపై కత్తితో దాడి

**కొణిజర్ల : సూర్య మేజర్ న్యూస్**

ఓ మహిళపై కత్తితో దాడి జరిగిన ఘటన శుక్రవారం మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... ఖమ్మం వైరా ప్రధాన రహదారిలోని తుమ్మలపల్లి క్రాస్ రోడ్డు వద్ద కావిటి రామకృష్ణ ఆయన సతీమణి ఉదయలక్ష్మి రహదారి పక్కనే ఓ ఇల్లు అద్దెకు తీసుకొని స్వీట్ షాప్ నిర్వహిస్తున్నారు. స్వీట్ షాప్ కి ఎదురుగా ప్రధాన రహదారికి పక్కనే అదే గ్రామానికి చెందిన ఓ వ్యాపారి నాలుగు చక్రాల బండి పై పూల వ్యాపారం చేస్తున్నాడు. తమ షాపుకి అడ్డుగా ఉంటే తమ వ్యాపారం ఏ విధంగా కొనసాగుతుందని ఆ బండిని అక్కడ నుండి తొలగించాలని స్వీట్ షాప్ యజమాని రామకృష్ణ అభ్యంతరం తెలిపాడు. ప్రధాన రహదారి వెంబడి పూల వ్యాపారం నిర్వహించే చిరు వ్యాపారికి చెందిన వత్తాసు పలికిన ఒకే సామాజిక వర్గానికి చెందిన మాజీ కోపంతో స్వీట్ షాప్ యజమాని రామకృష్ణ పై తన ఇష్టం వచ్చినట్లు బూతు తిడుతూ ఆవేశంతో పక్కనే ఉన్న కొబ్బరి బోండాల కత్తితో దాడి చేసే ప్రయత్నం చేయగా అడ్డువచ్చిన ఆ యజమాని సతీమణి విజయలక్ష్మి చేతి వేలు కత్తి గాటు గురై తీవ్ర రక్తస్రావం అయింది. । బాధితురాల ఫిర్యాదు మేరకు స్థానిక కొనిజర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# ఏకగ్రీవంగా టి ఎన్ జి ఓస్ సత్తుపల్లి యూనిట్ ఎన్నికలు

## -అధ్యక్షునిగా చింతకాయల కృష్ణ,

## - కార్యదర్శిగా చీకటి చైతన్య.

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్.**

కేంద్రసంఘం ఆదేశానుసరం జిల్లా ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం టి ఎన్ జి ఓస్ సత్తుపల్లి యూనిట్ ఎన్నికలు జరిగాయి. ప్రతిష్టత్మక మైన టి ఎన్ జి ఓస్ సత్తుపల్లి యూనిట్ ఎన్నికలకు పి లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైంది. అధ్యక్షునిగా చింతకాయల కృష్ణ, కార్యదర్శిగా చీకటి చైతన్య, కోశాధికారిగా పగిడిపల్లి అయోధ్య, తో పాటు మరో 12 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, టి ఎన్ జి ఓస్ జిల్లా మాజీ అధ్యక్షులు పొట్టపెంజార రామయ్య, సభ్యులు జడ్ ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, కె లలితకుమారి, జిల్లా నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, కందుల విజయ్, బజ్జూరి వెంకటేశ్వరరావు, బి రాములు, ఎస్ కె దర్గాబి, ఆశాజ్యోతి సత్తుపల్లి యూనిట్ నాయకులు పాల్గొన్నారు.





**నూతన కమిటీని అభినందించిన టి ఎన్ జి ఓస్ జిల్లా నేతలు ...**

ఏకగ్రీవంగా ఎన్నికైన సత్తుపల్లి నూతన కమిటీ సభ్యులను జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ ఇతర నేతలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ బాధ్యులు ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేయాలని కోరారు. జిల్లా స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమదృష్టికి, రాష్ట్ర స్థాయిలోని సమస్యలను కేంద్ర సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలి

## -పేదలకు 12 వేల రూపాయలు, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇళ్ళు , పెన్షన్లు పెంచిఇవ్వాలి.

## -బికేఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్.**

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి వారిని ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి వేంసూరు ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా పేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లతో పాటు, అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని పెంచిన పెన్షన్లు వెంటనే ఇచ్చి పేదలను ఆదుకోవాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లు ఇంకా రాలేదని వెంటనే కూలి డబ్బులు వరకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ నాయకులు ఎస్.కె రంజాన్ బి, సిపిఐ వేంసూర్ కార్యదర్శి షేక్ లాల్ మహమ్మద్, ఏఐవైఎఫ్ నాయకులు షేక్ హమీద్,అజయ్, వ్యవసాయ కూలీ సంఘం నాయకులు సుధ ,బక్కమ్మ, శిరీష శ్రావణి కృష్ణవేణి ,వెంకట ,నరసమ్మ అంజమ్మ మారేశ్వరి నాగమణి అనిత విజయలక్ష్మి శిరీష సునీత సుభద్ర శశిరేఖ నేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బోనకల్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల కేంద్రమైన బోనకల్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం బతుకమ్మ సంబురాలను మధిర ఐసిడిఎస్ సిడిపిఓ బాలత్రిపుర సుందరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులతో కలిసి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆట,పాటలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ బాలా త్రిపుర సుందరి మాట్లాడుతూ బాలికల హక్కులు , చట్టాల గురించి అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు ,సంపూర్ణ సమతుల్య ఆహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత , రక్తహీనత, చదువు ,మానవ అక్రమ రవాణా , మంచి అలవాట్లు అలవర్చుకోవడం వంటి అంశాల గురించి వివరించారు .అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 112, 181 గుర్చి బాలికలకు సూచనలు చేశారు. మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. హ్యూమన్ ట్రాఫికింగ్ బాధితులు 100, మహిళా హెల్ప్‌లైన్ 181, 1098 చైల్డ్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా



మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీలు రమాదేవి, శిరీష , నాగమణి , రత్నకుమారి, ఆయాలు, మహిళలు , బాలికలు ,చిన్నారులు పాల్గొన్నారు.

## త్వరలో 'ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకం

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య పర్యవేక్షణలతో ఖమ్మం జిల్లాలోని ప్రముఖుల వ్యాసాలతో త్వరలో ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం పుస్తక సంకలనాన్ని తీసుకరానున్నట్లు కోర్ కమిటీ కన్వీనర్, ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కోర్ కమిటీ ఏర్పడినట్లు తెలిపారు. కన్వీనర్‌గా పురిమళ్ల సునంద, సభ్యులుగా సయ్యద్ షఫీ, నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ ఉంటారని తెలిపారు. ఖమ్మం జిల్లా నైసర్గిక స్వరూపం, ప్రాచీన చరిత్ర, సంస్కృతి, జీవన విధానం, పర్యాటక ప్రదేశాలు, పురాతన దేవాలయాలు, సాగు, తాగునీటి వనరులు, వ్యవసాయం-అనుబంధ పరిశ్రమలు, అడవులు, పారిశ్రామీకరణ, విద్యా, వైద్య రంగం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జిల్లా పాత్ర, జిల్లా అభివృద్ధిలో రాజకీయ నాయకుల పాత్ర, మహిళాభ్యుదయం, సాహిత్యాభివృద్ధి తదితర అంశాలపై ఈ పుస్తకంలో వ్యాసాలుంటాయని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని ప్రముఖులతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు సునంద తెలిపారు.

## కారేపల్లి మండల కార్యదర్శుల కమిటీ ఎన్నిక



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 04) మండలం గ్రామ పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీను శుక్రవారం ఎన్నుకున్నారు. ఎంపీ డీవో సమావేశ మందిరంలో జరి గిన కార్యదర్శుల సమావేశంలో మండల అధ్యక్షులుగా నెహ్రూ, ప్రధాన కార్యదర్శిగా హరి, ఉపాధ్యక్షు లుగా మద్దెల వెంకటేష్, కోశాధికారిగా కొత్తపల్లి అనూష, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పెంద్ర అనిల్‌కుమార్, గౌరవ సలహాదారులుగా కొండపల్లి అనిల్, రామకృష్ణలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎంపీవో రవి ప్రసాద్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పని ఒత్తిడి తగ్గించాలని, గ్రామపంచాయతీలకు నిధులు వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## సింగరేణిలో అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబురం...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్04)మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బతుకమ్మ శుక్రవారం సంబురాలను జరిపారు. చిన్నమడెంపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలోని కౌమారదశ ఆడ పిల్లల కు వివిధ ఆంశాలలో క్రీడలు లు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టీ.గీతాబాయి మాట్లాడుతూ కౌమారదశ పిల్లల వ్యకిగత పరిశుభ్రత వారి శరీరక, మానసిక మార్పులు, తీసుకోవల్సిన పోషకాహారం గురించి వివరించారు. ఆడ పిల్లల చదువుతోనే సమజాభివృద్ధి సాధ్యమన్నారు.అడపిల్లలు చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

## ఏకగ్రీవంగా టి ఎన్ జి ఓస్ వైరా యూనిట్ ఎన్నికలు...

**సూర్య (మేజర్ న్యూస్)**





కేంద్రసంఘం ఆదేశానుసరం జిల్లా ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం టి ఎన్ జి ఓస్ వైరా యూనిట్ ఎన్నికలు జరిగాయి. ప్రతిష్టాత్మకమైన టి ఎన్ జి ఓస్ వైరా యూనిట్ ఎన్నికలకు గుర్రం ధనలక్ష్మి గారు ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. ఈ ఎన్నికల్లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైంది. అధ్యక్షునిగా తన్నీరు ప్రవీణ్, కార్యదర్శిగా దొండ అనంతరాములు, కోశాధికారిగా గుగులోత్ వాల్య , తో పాటు మరో 12 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికైన న్యూటన్ కార్యవర్గాన్ని జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, టి ఎన్ జి ఓస్ జిల్లా మాజీ అధ్యక్ష కార్యదర్శులు పొట్టపెంజార రామయ్య, గంగవరపు బాలకృష్ణ, సభ్యులు జడ్ ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, కె లలితకుమారి, జిల్లా నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, కందుల విజయ్, బి రాములు, ఆశాజ్యోతి వైరా యూనిట్ నాయకులు పాల్గొన్నారు... నూతన కమిటీని అభినందిoచింది టి ఎన్ జి ఓస్ జిల్లా నేతలు ... ఏకగ్రీవంగా ఎన్నికైన సత్తుపల్లి నూతన కమిటీ సభ్యులను జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ ఇతర నేతలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ భాద్యులు ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేయాలని కోరారు. జిల్లా స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమదృష్టికి, రాష్ట్ర స్థాయిలోని సమస్యలను కేంద్ర సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు...

## శస్త్ర చికిత్సలకు ఎల్ ఓ సిల మంజూరు

### - ఎంపీ వద్దిరాజు సిఫారసు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

అనారోగ్యంతో బాధపడుతూ.. శస్త్ర చికిత్స చేయించుకునే స్థోమత లేని ఇద్దరికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాదితులకు చెరో రూ. 2 లక్షల రూపాయల చొప్పున మొత్తం రూ. 4 లక్షల ఆర్థిక సాయం అందేలా చేశారు. ఈ మేరకు వారికి ఎల్వోసీ మంజూరు పత్రాలు అందజేసి.. శస్త్ర చికిత్సకు సాయపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ములకలపల్లి మండలం వేపలగడ్డకు చెందిన వై. వెంకటేశ్వర్లు, కొణిజర్ల మండలం పెద్ద గోపతి గ్రామానికి చెందిన బి. హారికలు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వేర్వేరుగా.. స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స కోసం వెళితే.. హైదరాబాద్ కు వెళ్లాలని సూచించారు. ఈ మేరకు నిమ్స్ ఆసుపత్రిలో సంప్రదించడంతో.. శస్త్ర చికిత్స చేయాలని అందుకు భారీగా ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు తెలిపారు. దీంతో ఆ కుటుంబాలు వైద్య సాయం కోసం ఖమ్మంలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సంప్రదించారు. ఎంపీ రవిచంద్ర సిఫారసు మేరకు.. తెలంగాణ ప్రభుత్వం చెరో రూ. 2 లక్షలను మంజూరు చేస్తూ.. ఎల్వోసీలు జారీ చేసింది. వీటిని ఎంపీ రవిచంద్ర కార్యాలయ సిబ్బంది బాధితులకు అందజేశారు.

## దసరా సెలవులను అమలు చేయని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### - తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు

### - కొన్ని ప్రయివేట్ పాఠశాలలు దసరా సెలవులను సంపూర్ణంగా అమలు చేయడంలేదని డిఇఓ ఆఫీసు ముందు టిపిటిఎఫ్ నిరసన, ధర్నా

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ ) :**



ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి దసరా సెలవులను సంపూర్ణంగా అమలు చేయని ప్రైవేట్ స్కూల్స్ పైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు దసరా సెలవులను సంపూర్ణంగా అమలు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా అక్టోబర్ 2 నుండి 14 వరకు సంపూర్ణమైన సెలవులను ప్రకటించిందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పండగ సెలవులను కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సంపూర్ణంగా అమలు చేయకుండా విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయించి ఇచ్చే పండుగ సెలవులను పలు ప్రైవేట్ విద్యాసంస్థలు సాంప్రదాయాలను తుంగులో తొక్కుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ మాట్లాడుతూ.. దసరా సెలవులలో పాఠశాలలను నడిపే యజమాన్యాలపై శాఖపరమైన చర్యలతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు చౌహాన్ చౌదరి, జి. నాగరాజు, బి. కోటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం చావా శివరామకృష్ణ....

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** దేశానికి అన్నం పెట్టే రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే రైతులకు మేలు జరుగుతుందని రైతు సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుంది అన్నారు. 2008 లో మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడు ఏకకాలంలో రైతులకు 68 వేల కోట్లు రుణమాఫీ చేశామని మళ్ళీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ జరిగిందని అన్నారు.గత పది సంవత్సరాలు క్రితం తెలంగాణ పేరిట అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్కార్ పావలా పావలా ఇచిందేతప్ప రైతు రుణమాఫీ చేసిన దాఖలాలులేవు. మొదటి 5 సంవత్సరాల్లో చేసింది కేవలం 16 వేల కోట్లే తరువాత 12వేల కోట్లు చేసిందన్నారు.రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చామని గతంలో గుట్టలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు బంధు ఇచ్చారని కానీ ఇప్పుడు నిజమైన రైతులకు ఇస్తామని, గతంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సన్నాపు వడ్లకు 500 రూపాయలు బోనస్ . రైతులకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగు నీరు అందించే లక్ష్యం పెట్టుకుంది అన్నారు.ఇది దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. రైతుల పక్షాన ఈ ప్రాంత ప్రజల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర, రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ధన్య వాదాలు తెలిపారు.



# తాగించుండ్రీ.. ఫుల్ గా తాగించుండ్రీ....

**-అబ్కారీ శాఖకు సర్కారు టార్గెట్లు**

**-జనాభాకు తగ్గట్టు లిక్కర్ సేల్స్ పెంచాలె**

**-వైన్స్‌కు నెలనెలా 10 -20 శాతం అడిషనల్ స్టాక్**

**-టార్గెట్ చేరుకునేందుకు గల్లీ గల్లీకి బెల్టు షాపులు**






**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ఓ పల్లెలో పనిచేసే కూలీ సాయంత్రం పని ముగించుకొని ఇంటికి వచ్చేసరికి చీకటిపడింది. మద్యం మీద మనసు పడింది. పది కిలో మీటర్ల దూరంలో ఉన్న మండల కేం ద్రానికి వెళ్తే కానీ మద్యం బాటిల్ తెచ్చుకోలేడు. అంత ప్రయాస ఎందుకులే అని ఊర్లోనే మద్యం అమ్ముతున్న వ్యక్తి వద్దకు వెళ్లాడు. రూ.150 విలువైన మద్యం బాటిల్‌ను అతడి నుంచి రూ.200కు కొనుగోలు చేశాడు. ఇదీ గ్రామాల్లో జరుగుతున్న తతంగం పొద్దులేదు మాపు లేదు ఎప్పుడు పడితే అప్పుడు బార్లు తెర్చుడు.. ఏ ఊర్లన్న జనం పెరిగితే ఆ ఊర్ల సేల్స్ పెంచుడు.. ఎట్లయిన సరే మందు అమ్మాలె.. గల్లా పెట్టె నింపుకోవాలె.. ఇదీ రాష్ట్ర సర్కార్ టార్గెట్.ఏ నెలకానెల లిక్కర్ అమ్మకాల టార్గెట్లను పెంచుతూ పోతున్నది.టార్గెట్లను రీచ్ కావడానికి వ్యాపారులు గల్లీ గల్లీకి బెల్ట్? షాపులను తెరుస్తున్నరు.

"తాగించుర్రి.. బగ్గ తాగించుర్రి..

జనాభా ఎట్ల పెరుగుతున్నదో దానికి తగ్గట్లే లిక్కర్ సేల్స్ పెంచుర్రి.." ఇదీ ఆబ్కారీ శాఖకు రాష్ట్ర సర్కారు ఇస్తున్న డైరెక్షన్.సర్కారు ఆదేశాలకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ జిల్లాలవారీగా నెల నెలా టార్గెట్లను పెంచుతూ పోతున్నది.ప్రతి నెలా వైన్స్ షాపులకు దాదాపు 10 నుంచి 20 శాతం అడిషనల్ స్టాక్‌ను సప్లయ్ చేస్తున్నది.అదే రేంజ్‌లో సర్కారుకు ఆదాయంటార్గెట్ రీచ్ కాకుంటే ఆఫీసర్లపై చర్యలు!పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా లిక్కర్ టార్గెట్‌ను ప్రతి సంవత్సరం 10 నుంచి 20శాతం పెంచాలని ఆబ్కారీ శాఖను సర్కారు ఆదేశిస్తోంది. ఉదాహరణకు గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో కనీసం 10 నుంచి 20 శాతం స్టాక్‌ను ఎక్కు వగా అమ్మాలని ఎక్సైజ్ ఆఫీసర్లకు టార్గెట్ పెట్టింది.ఏదైనా పరిస్థితు ల్లో టార్గెట్ రీచ్ కాకుంటే అక్కడి అధికారులు, సిబ్బంది పనితీరు బాగాలేదని ఉన్నతాధి కారులు ముద్రవేస్తున్నారు.వాళ్లకు లిక్కర్‌షా పులపై అజమాయిషీ లేదని, లేదంటే అక్కడ గుడుంబా, నాటు సారా అమ్మకాలను అరిక ట్టలేకపో తున్నారని ఆరోపిస్తూ చర్యలు తీసుకుం టున్నారు. టార్గెట్లు రీచ్ అయిన వారిని ప్రమోషన్లతో ప్రోత్సహిస్తు న్నారు.దీంతో ఉన్నతాధికారుల ఒత్తిళ్లు తట్టుకోలేక జిల్లా ఆఫీసర్లు నెల నెలా టార్గెట్లు పెంచుతూ పోతున్నారు .దీనిని రీచ్ అయ్యేం దుకు మద్యం వ్యాపారులకు చుక్క లు కనిపిస్తు న్నాయి.తప్పనిసరి పరిస్థితుల్లో స్టాక్ తీసుకెళ్లిన లిక్కర్ వ్యాపారి.. తన లిక్కర్ షాపుతో పాటు తన ఏరియాలోని బెల్టుషా పుల ద్వారా అమ్ముడు. ఆఫీసర్లు ఏ నెలకానెల టార్గెట్లు పెంచుతూ పోవడంతో వాటిని రీచ్ కావడానికి గల్లీ గల్లీకి బెల్టుషాపులు తెరుస్తున్నారు.డెయిలీ మానిటరింగ్ మండలాల పరిధిలో వైన్స్‌లవారీగా టార్గెట్లను ఎక్సైజ్ ఎస్ఐ, సర్కిళ్లవారీగా సీఐలు డెయిలీ మానిటరింగ్ చేస్తున్నారు.స్టాక్‌ను ఎప్పుడు, ఎంత తీసుకెళ్లాలి వరుసగా హాలీడేస్ వస్తే ముందే తీసుకె ళ్లేలా.. ఎలా ప్లాన్ చేసుకోవాలి.. అనేది ఎస్ఐలే దగ్గరుండి మానిటర్ చేస్తారు.రోజూ షాపులవారీగా జరిగే సేల్స్‌ను కూడా డెయిలీ ఆన్‌లైన్‌లో వీళ్లే చెక్‌చేస్తుంటారు.మొదటి మూడువారాలు ఏదైనా షాపు టార్గెట్ రీచ్ కాకపోతే చివరివారంలో సీఐలు లైన్‌లోకి వచ్చి.. ఆయా షాపు యజమానులకు ఫోన్ చేసి లిక్కర్ సేల్స్ పెంచేలా ఒత్తిడి తెస్తున్నారు.

# మెడికల్‌లో సీటుసాధించిన జన్నారం విద్యార్థిని



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నీట్ ఫలితాల్లో మండల పరిధిలోని జన్నారం గ్రామానికి చెందిన పగిడిపల్లి మాధవి అనే విద్యార్థి ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించింది. మాధవి పదో తరగతి వరకు బూర్గంప హాడ్ గురుకుల విద్యాలయంలో ఇంటర్మీడి యట్ కమ్మంలోని ప్రైవేట్ కాలేజీలో చదివింది పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించి ఇంటర్మీ డియట్ లో సైతం స్టేట్ ర్యాంకు పొందింది. జనగామ లోని ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ఫ్రీ సీటు సాధించడం పట్ల తల్లిదం డ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు శ్రీను,లక్ష్మి కూలి పని చేస్తూ మాధవిని ఎంతో కష్టపడి చదివించారు. వారి కష్టానికి ఫలితంగా మాధవి సైతం మొదటి నుండిచదువులో ఎంతో ప్రతిభ చూపిస్తూ కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించింది.

# వ్యాపార కుటుంబంపై కత్తితో దాడి

**-అడ్డువచ్చిన భార్య వేలును నరికిన ఓ మాజీ ప్రజాప్రతినిధి.**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** ప్రజలకు రక్షణ కవచంగ నిలవాల్సిన ఓ మాజీ ప్రజాప్రతినిధి ఓ వ్యాపారి కుటుంబం పై కొబ్బరి బొండాలకు ఉపయోగించే కత్తితో వ్యాపారి పై దాడి చేయగా అడ్డువచ్చిన భార్య చేతిని నరక టంతో తప్పించుకున్న చేతి వేలుసగం తెగటంతో కలకలం రేపింది.ఈ సంఘటన మండలంలోని తనికెళ్ల గ్రామంలో చోటు చేసుకుంది..వివరాలకు వెలితే...తనికెళ్ల గ్రామానికి చెందిన కావిటి. రామకృష్ణ భార్య ఉదయ లక్ష్మీ ఇద్దరు వ్యాపారం నిర్వహిస్తున్నారు. జాతీయ రహదారి అతి సమీ పంలో తుమ్మలపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఓ ఇల్లును కిరాయికి తీసుకొని స్వీట్ షాప్ నిర్వహిస్తున్నారు.స్వీట్ షాప్ కు ఎదురుగా నాలుగురికల రిక్షా బండి పై గ్రామానికి చెందిన ఓ కుటుంబ పూల వ్యాపారం చేస్తున్నారు.స్వీట్ షాప్ కు ఎదురుగా ఉన్న పూల బండి తీయాలని సదరు స్వీట్ షాప్ యజమాని రామకృష అభ్యంతరం చెప్పాడు.ఈ క్రమంలో ఒకే సామాజిక వర్గం కావటంతో ఓ మాజీ ఎంపిటిసి కోపంతో పూగిన మాజీప్రజాప్రతినిది స్వీట్ వ్యాపారిపై దౌర్జన్యం చేసి తను ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ పక్కన ఉన్న కొబ్బరి బొం డాలు కొట్టే కత్తి తీసుకొని స్వీట్ వ్యాపారం చేసుకొనే రామకృష్ణపై దాడి చేయగా అడ్డు వచ్చిన భార్య విజయ లక్ష్మి వేలు తెగిపోయింది.దీనిపై సదరు మాజీ ప్రజాప్రతినిధిపై పోలీసులకు పిర్యాదు చేశారు.విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్ లో కోరారు.

# భారత ప్రజలందరికీ ఒక న్యాయం

**-భారతదేశ దళితులకు ఒక న్యాయమా**

**-దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి**



**ఖమ్మం- సూర్య మేజర్ న్యూస్ :-** ఖమ్మం అక్టోబర్ 4 ఖమ్మం నగరం తెలంగాణ దళిత క్రైస్తవ సమావేశం జరిగినది ఈ సమావేశమునకు అడ్వకేట్ పల్లా రాజశేఖర్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డోర్నకల్ డైయోసిస్ బిషప్ ది రైట్ రెవరెండ్ డాక్టర్ కే పద్మారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా రాజశేఖర్ మాట్లా డుతూ ఈ సమావేశం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1950 పారా నెంబర్ 3 ఆఫ్ కాన్స్టిట్యూషన్ ఒక్క సవరణపై నిర్వహించుట జరిగినది. ఆర్డర్ ప్రకారం మొదటిగా సిక్కులను, బౌద్ధులను ముస్లింలను, క్రైస్తవులుగా ఎవరైనా షెడ్యూల్ కులమునకు చెందిన వారు పై మతంలోనికి మారిన ఎడల షెడ్యూల్ కులాలుగా పరిగణింపబడరు. ఈ ఆర్డర్లో 1956లో సిక్కుల పోరాట ఫలితంగా మరియు 1990లో బౌద్ధుల పోరాట ఫలితంగా వీరిని ఎస్సీల్లో కలపటం జరిగినది. మతమునకు కానీ క్రైస్తవ మతంలోనికి కానీ మారిన యెడల వారి యొక్క సామాజిక స్థితిగతులు కానీ ఆర్థిక స్థితిగతులు గాని వివక్ష మారలేదు మారలేదు. ఈ కమిషన్ కు మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె జి బాలకృష్ణన్ నాయకత్వం వహించారు ఇందుమూలముగా దళిత క్రైస్తవ సోదర సోదరీమణులకు తెలియజేయునది ఏమనగా అతి తక్కువ సమయంలోనే కమిషన్ తెలంగాణ రాష్ట్రమునకు రానున్నది కావున దళిత క్రైస్తవ లందరం ఐక్యమత్యంతో పెద్ద ఎత్తున పాల్గొని దళిత క్రైస్తవులను ఎస్సీలు గా పరిగణించాలని విన్నవించుకుందాం. దీనికిగాను మనమందరం సిద్ధపడి అందరం ఆపై మన హక్కుల కోసం పోరాటం చేద్దాం " మతం మారితే కులం మారదు! భారత ప్రజలందరికీ ఒక న్యాయం - భారత దళితులకు ఒక న్యాయమా?" ఈ సమావేశంలో రెవరెండ్ డాక్టర్ వి. విశ్వం ఖమ్మం గ్రూప్ చైర్మన్, ఏర్పుల కిషోర్ ఖమ్మం గ్రూప్ సెక్రటరీ, రెవరెండ్ పి రమేష్, గ్రూప్ చైర్మన్ ఎన్ఎస్పి, పల్లా కిషోర్ ట్రెజరర్, కనపర్తి సంజీవరావు ట్రెజరర్, బొబ్బరడ జోసెఫ్ రామారావు సెక్రటరీ, కామ ప్రభాకర్, ఏర్పుల సురేష్, పేరం మల్లయ్య, చిరంజీవి, రాసమల్ల ప్రశాంత్, ఆమదాల ఉపేందర్ ఇతర సంఘ నాయకులు గురువులు పెద్ద ఎత్తులో పాల్గొని జయప్రదం చేయటం జరిగింది.

## దేవీ నవరాత్రుల ప్రత్యేక పూజ లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్డ నగేష్



ఖమ్మంసూర్యమేజర్ న్యూస్ః–

ఖమ్మం నగరం 27 డివిజన్ శ్రీనివాస్ నగర్ అయ్యప్పస్వామి గుడి దగ్గర శ్రీశ్రీశ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటి సప్తమ (7) వార్షికోత్సవం దేవీ నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి . శుక్రవారం స్థానిక కార్పొరేటర్ దొడ్డ నగేష్ పూజలో పాల్గొని అమ్మ కరుణ ఆశీస్సులు అందరిపై ఉండాలని , ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని , అమ్మ అనుగ్రహం ఉంటే అంత శుభమే అని ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఈ దసరా పండుగను చాలా సంతోషంగా ప్రజలందరూ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అమ్మవారిని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ కమిటి అధ్యక్షులు కత్తురోజు శ్రీనివాసాచారి , ఉపాధ్యక్షులు వల్లూరు తిరుపతిరావు యాదవ్ , ప్రధాన కార్యదర్శులు మామిళ్ళపల్లి భజన్నారాయణమూర్తి , బొల్లోజు శంకరాచారి , తేజావత్ కిషన్ మండలోజు సద్గుణాచారి మహిళా కార్యనిర్వహణ కమిటి శ్రీమతి బొల్లోజు వెంకటలక్ష్మి , శ్రీ రాముల కృష్ణకుమారి , కత్తురోజు ఉమ , చేపూరి పద్మావతి , వల్లూరు ధనలక్ష్మి , మండలోజు శారద , తుప్పత్తి కళావతి , కల్లూరి అన్నపూర్ణ , తేజావత్ లక్ష్మి , పంతిని సంధ్య తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ముద్ద పప్పు బతుకమ్మ వేడుకలు



ఖమ్మంసూర్యమేజర్ న్యూస్ః–

56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో ముద్ద పప్పు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు . మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో ఈ బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు . స్థానిక మహిళలు , చిన్నారులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు , కోలాటాలు ఆడారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు ప్రముఖులు పాల్గొన్నారు .

## ఘనంగా ముద్దపప్పు బతుకమ్మ







ఖమ్మంసూర్యమేజర్ న్యూస్ః–

బతుకమ్మ సంబరాల్లో భాగంగా, మూడవ రోజైన ముద్దపప్పు బతుకమ్మ రోజును తెలంగాణ భవన్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ & జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ అధ్యక్షతన చాలా అట్టహాసంగా, వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా పరిషద్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ (RJC), మాజీ సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అడ్వకేట్ బిచ్చాల తిరుమలరావు, ఉద్యమకారులు డొకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, మహిళా నాయకురాళ్ళు కొల్లు పద్మ, నిరోషా, భారతి, టౌన్ నాయకులు మాటేటి కిరణ్, ఫ్రాన్సిస్, ఇతర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# డీఎస్సీలో సత్తా చాటిన ఖమ్మం బీసీ స్టడీ సర్కిల్



మేకల సందీప్ 4వ ర్యాంక్



బొడ్డుపల్లి పెద్దిరాజు ఫస్ట్ ర్యాంక్ హెచ్ నెం 244922158078



సిహెచ్ రాధాకృష్ణ 7వ ర్యాంక్



మీసాల యామిని 5వ ర్యాంక్



కే నాగభూషణం 5వ ర్యాంక్

ఖమ్మంసూర్యమేజర్ న్యూస్ః–

ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ స్టడీ సర్కిల్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 2023 – 24 సంవత్సరంలో నిర్వహించిన డీఎస్సీ ఎస్ జి టి , స్కూల్ అసిస్టెంట్ కు ఉచిత శిక్షణను పూర్తి చేసుకున్న 259 మంది అభ్యర్థులకు గాను 62 మంది అభ్యర్థులు అర్హత సాధించబోతున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. వారిలో బొడ్డుపల్లి పెద్దిరాజు డీఎస్సీలో ఫస్ట్ ర్యాంక్ సాధించారని అదేవిధంగా ఇటీవలె సత్తుపల్లి ప్రభుత్వ కళాశాలలో జెఎల్ గా జాయిన్ అయి పెద్దిరాజు విధులు నిర్వహిస్తున్నారని, గురుకులాల్లో పీజీటీ, టీజీటీ కూడా పెద్దిరాజు ర్యాం కులు సాధించారని, 4వ ర్యాంక్ మేకల సందీప్ స్కూల్ అసిస్టెంట్ గా 5వ ర్యాంక్ మీసాల యామిని ఎస్జిటిగా 5వ ర్యాంక్ కతారపు నాగ భూషణం స్కూల్ అసిస్టెంట్ 6వ ర్యాంక్ పాలెపు నాగేశ్వరరావు స్కూల్ అసిస్టెంట్ గా 6వ ర్యాంక్ ఎనుముల నరేష్ ఎస్జిటిగా 7వ ర్యాంక్ చిల్లపల్లి రాధాకృష్ణ ఎస్జిటి11వ ర్యాంకు ఉదారపు సత్యనారాయణ ఎస్ జి టి గా 12 వ ర్యాంక్ దేశగాని వీరన్న స్కూల్ అసిస్టెంట్ గా 13వ ర్యాంక్ మునిగంటి పీ లక్ష్మి కుమారి స్కూల్ అసిస్టెంట్ స్కూల్ అసిస్టెంట్ ర్యాంకులు డైరెక్టర్ శ్రీలత తెలిపారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయములో వైభవంగా బతుకమ్మ సంబురాలు







కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ప్రధాన కార్యాలయము, కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్ లలో పని చేసే మహిళా ఉద్యోగులు వైభవముగా బతుకమ్మ సంబురాలలో బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ , మేనేజింగ్ డైరక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులందరికి బతుకమ్మ పండుగ చేసుకునే సింగరేణి వ్యాప్తముగా గల మహిళా ఉద్యోగినులకు,ఉద్యోగుల కుటుంబ సభ్యులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ ఇంతమంది మహిళలు ఒక్క చోట ఈ బతుకమ్మ పండుగలో పాల్గొనటం చాలా సంతోషం అని, తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఈ రోజు ముద్ద పప్పు బతుకమ్మ ను నిర్వహించుకుంటున్నామని తెలిపారు.అనంతరం మహిళా ఉద్యోగులు అందరూ బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. తదుపరి ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, పాల్గొన్న అందరికీ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ చేతుల మీదుగా ప్రోత్యహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరెక్టర్ (ఈ,ఎం ,ఆపరేషన్స్) డి. సత్యనారాయణ రావు, డైరక్టర్ డైరక్టర్ (పిఅండ్పి పా) జి.వేంకటేశ్వర రెడ్డి, డి.హరిణి సత్యనారాయణ, జి. సునీతా వేంకటేశ్వర రెడ్డి, జిఎం(పర్సనల్) ఐఆర్ ,పిఎం కవితా నాయుడు, సిఎంఒఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎం .విజయ భాస్కర్ రెడ్డి, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డివై.పిఎంలు కే.శివ కుమార్, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అధికారులు, ఉద్యోగులు , సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మరో అల్పపీడనం.. ఇక నాన్‌స్టాప్ వర్షాలే వర్షాలు.. 3 రోజుల వెదర్ రిపోర్ట్ ఇదిగో..

సూర్య (మేజర్ న్యూస్) –

నైరుతి బంగ్లాదేశ్, పొరుగు ప్రాంతంలో ఉన్న ఎగువ ఉపరితల ఆవర్తనం ప్రభావంతో, ఉత్తర బంగాళాఖాతం, బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్‌కు ఆనుకుని ఉన్న తీర ప్రాంతాలపై అల్పపీడనం ఏర్పడింది.దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో వీళ్ళకొద్దీ నైరుతి వైపునకు వరకు వంగి ఉంది. పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ బంగాళాఖాతం మీద ఎగువ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ వరకు విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో ఏపీలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.. అమరావతి వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. రాబోవు మూడు రోజులకు ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో చూడండి..ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :– శుక్రవారం, శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది.రాయలసీమ :– శుక్రవారం, శనివారం భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

# విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసే కేంద్రం ప్రయత్నాలను అడ్డుకోవాలి

### విలేకరుల సమావేశంలో 114 యూనియన్ నాయకులు వెల్లడి




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రామగుండం ప్లాంటును సింగరేణి, జెన్కో ఆధ్వర్యంలో 51 49 శాతం వాటాలతో నిర్మించాలని పని కుట్రతో కూడుకుందని ఇందులో కేంద్రం పాత్ర ప్రముఖంగా ఉందని 1104 యూనియన్ నాయకులు తెలిపారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్టిజన్ల సర్వీస్ రూల్స్ బెనిఫిట్ లన్నీ కూడా రాకుండా ఒకే పనికి రెండు రకాల రూల్స్ ను వర్తింప చేస్తూ మోసం చేస్తున్న జెన్కో విధానాలను దయబెట్టారు. 2019 పిఎస్సిని సరిచేయాలని, 99 తర్వాత పెన్షన్ సౌకర్యం జిపిఎఫ్ నుండి ఈపీఎఫ్ మార్పు తదితర అంశాలు త్వరగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామగుండం ప్లాంట్ ను సింగరేణి తో కలిసి నిర్మించడం సరైంది కాదన్నారు. కొత్తగా నిర్మాణం చేసే ప్లాంట్ కు అన్ని రకాల సౌకర్యంగా ఉందని, ఇది ప్రజలకు మేలు చేసేదిగా ఉందన్నారు. నీళ్లు నిధులు ఉద్యోగాలు అనే విధానాలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కార్మికులకు చాలా అన్యాయం చేసిందన్నారు. కార్మికుల సమస్యల మీద 114 యూనియన్ ఆధ్వర్యంలో సదస్సు అవగాహన సదస్సు చైతన్య సదస్సులు నిర్వహించామన్నారు. కార్మికుల సమస్యల విషయంలో ప్రభుత్వాలు జెన్కో యాజమాన్యం తమ పద్ధతి మార్చుకోకపోతే జేఏసీ ఏర్పాటు చేసి త్వరలోనే సమ్మె కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వేమునోరి వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి సాయిబాబు. అడ్వైజర్ జనార్దన్ రెడ్డి. ప్రచార కార్యదర్శి దుర్గా. అశోక్. జనార్దన్ రెడ్డి. సుధీర్. 114 యూనియన్ కేటిపిఎస్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఆర్.టి లవేతనాలువెంటనే చెల్లించాలి

### జోగ. రాంబాబు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** సిఆర్‌టిల వేతనాలను వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఐటిడిఏ భద్రాచలం పరిధిలో ఆశ్రమహైస్కూల్ లలో పనిచేస్తున్న సి ఆర్ టిలకు సుమారు ఎనిమిది నెలలు వేతనాలు అందక కుంటుంబాలు వ్యయ ప్రయసాలకు మానసిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం దసరా పండుగకైనా కుంటుంబసభ్యులతో సుఖసంతోషాల తో గడిపే పరిస్థితి లేకుండా పోయిందని,దసరా పండుగ కు ముందే వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు కార్మికులకు పెండింగ్ డిఏలు విడుదల చేయాలని ,ఆశ్రమపాఠశాల ల్లో పని చేస్తున్న డైలీ వేజి వర్కర్స్ వేతనాలు సుమారు 12నెలలనుండి అందటం లేదన్నారు. వారి బాధలు వర్ణా తీతమని, తక్షణమే వారి బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి



ఆధ్వర్యంలో డీఎస్సీ 2024 సెలెక్ట్ అయినటువంటి అభ్యర్థులకు1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్లు పారదర్శకంగా జరపాలని కోరారు.

# అరగంటలో ఆసుపత్రికి





### ఏజెన్సీలో ప్రజా వైద్యానికి మహర్దశ

### మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వం

### క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్న అధికారులు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** మన్యంలో ప్రజా వైద్యానికి మహర్దశ పట్టబోతుంది. రాష్ట్రంలోని అన్ని ఐటిడిఎల పరిధిలోని ఆసుపత్రులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం రంగం సిద్ధం చేయబోతుంది ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గిరిజనులు, చెంచుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకునేందుకు గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి ప్రణాళికలు తయారు చేస్తున్నారు. రానున్న ఇరవై రోజుల్లో ఈ ప్రణాళికలు అమలయ్యే అవకాశం ఉన్నది. ఏజెన్సీ లోని ఏ గ్రామం నుండైనా వైద్యం కోసం కేవలం అరగంటలో ఆసుపత్రికి చేరేలా పీహెచ్సీలు, సబ్ సెంటర్ల సంఖ్య పెంచబోతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ చేపట్టబోతున్న ఈ కార్యక్రమాలపై ముందస్తు పరిశీలన కోసం ఐటిడిఏ పీవో స్థాయి అధికారులను క్షేత్రస్థాయిలో ఆసుపత్రులను, మారుమూల గ్రామాలను సందర్శించాలని ఆదేశాలు ఇవ్వడంతో వారు శుక్రవారం నుండి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని ఆసుపత్రులను సందర్శిస్తూ అక్కడికి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఏజెన్సీలో సరైన రహదారి సౌకర్యం లేని మారుమూల గ్రామాల్లో నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లడానికి గోస పడకుండా ప్రసవ తేదీ కంటే ముందే గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో బర్త్ వెయిటింగ్ రూమ్ లో ఉంచాలని వైద్య శాఖ సిబ్బందికి ఖరాఖండిగా చెబుతున్నారు. ఏజెన్సీలోని అన్ని ఆసుపత్రులలో ప్రధాన సమస్యలుగా ఉన్న సిబ్బంది కొరత, మందుల కొరత తీర్చేలా చర్యలు చేపట్టబోతున్నారు.

### సాధ్యమైనంత త్వరగా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం...... ఐటిడిఎ పిఓ బి రాహుల్

క్షేత్ర స్థాయిలో ఆసుపత్రుల స్థితిగతులు తెలుసు కోవడానికి భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బొజ్జా రాహుల్ శుక్రవారం చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. అక్కడి డాక్టర్ సాయి వర్ధన్ ను అడిగి ఆసుపత్రిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బర్త్ వెయిటింగ్ రూముల వినియోగం గురించి ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామం నుండైనా అత్యవసర పరిస్థితుల్లో అరగంటలో ఆసుపత్రికి చేరుకునేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు పెంచనున్నట్లుగా వెల్లడించారు. రహదారి సౌకర్యం లేక అంబులెన్స్ చేరని మారుమూల గ్రామాలకు టూ వీలర్ అంబులెన్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో ఖమ్మం కేంద్రంగా డ్రగ్ స్టోర్ ఉండేదని ప్రస్తుతం కొత్తగూడెం కేంద్రంగా డ్రగ్ స్టోర్ రావడంతో త్వరలోనే జిల్లాలోని ఆసుపత్రులకు మందుల కొరత తీరనుందని తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ యంత్రాలు, రక్త పరీక్షకు సంబంధించిన పరికరాలను పరిశీలించారు. సరిపడా సిబ్బందిని త్వరలో నే నియమించేందుకు చర్యలు సిద్ధమైనట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న ప్రధాన సమస్య అయిన తాగునీటి సమస్యను సూర్య విలేకరి పిఓ దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తాగునీటి వసతి, కల్పించేందుకు తాను ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మహా లచ్చమ్మ గుడిలో పూజల్లో పాల్గొన్న వనమా రాఘవేంద్రరావు





**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని సంజయ్ నగర్ శ్రీ మహాలచ్చమ్మ దేవాలయం శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం జరిగిన పూజల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు శ్రీమాన్ ముదుంబై మురళి కృష్ణమాచార్యులు వనమా రాఘవేంద్రరావును ను పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాలచ్చమ్మ దేవస్థానం కమిటీ సభ్యులు బాలకృష్ణ, సునీల్ బాలాజీ, కృష్ణారెడ్డి, లక్ష్మణరావు, కమలాకర్,గ్యాస్ రాము,రఘు, టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బుక్యా వీరన్న, మహిళా నాయకురాలు బట్టు మంజుల, హరి, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ 930 పి రోడ్డును పరిశీలించిన డి.ఎస్.పి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఇల్లందు ఎన్ హెచ్ 930 పి ప్రధాన రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో ఇల్లెందు డిఎస్పి చంద్రభాను శుక్రవారం పరిశీలించారు. శుక్రవారం 9వ మైలు తండా, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, లాలు తండా వద్ద ఉన్న మూలమలుపు రోడ్డును పరిశీలించి నేషనల్ హైవే అధికారులకు, ఆర్ అండ్ బి అధికారులకు ప్రమాదాలు నివారించడానికి రోడ్డుకు ఇరువైపులా ప్రొటెక్షన్ బోర్డు, స్పీడ్ లిమిట్, సైడ్ లెవెల్స్ , రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎస్సై పోగుల సురేష్, నేషనల్ అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో బతుకమ్మ వేడుకలు



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ రేవంత్ డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యశాల సిబ్బంది వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలు పేర్చి వైద్యశాల ప్రాంగణంలో ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరేష్, శ్రీధర్ బాబు, సుగుణ, సత్యం, సునీత, మురళి, సువర్చల పార్వతి, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన కౌన్సిలర్ రాజకుమారి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)** – కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలోని కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి చేతులమీదుగా శుక్రవారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వారికి ఎంతో చేయూతగా ఉంటుందన్నారు. శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఇలాంటి కార్యక్రమాలను ఇంకా మరెన్నో పేదలకు అందే విధంగా చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూకల నరేష్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – దోర్నకల్ రాజకీయ దురందరుడు సీనియర్ రాజకీయ నాయకులు నూకల నరేష్ రెడ్డి అకాల మృతి పట్ల మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. నరేష్ రెడ్డి లాంటి నాయకుడు రాజకీయాలకు చాలా అవసరమని ఆయనను నమ్ముకున్న వారి కోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధపడే మహా నాయకుడని ఆయన అన్నారు ఈ క్రమంలోనే ఆయన అశ్వారావుపేట నియోజకవర్గానికి చేసిన సహాయ సహకారాలను మాజీ జడ్పీటీసీ పైడి గుర్తు చేసుకున్నారు. ఈ దిశలోనే నరేష్ రెడ్డి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

## సేంద్రియ పద్ధతులతో సాగు పంటలు వేయాలి



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండల వ్యాప్తంగా రైతులందరూ సేంద్రియ పద్ధతులతో పంటలను సాగు చేయాలని విన్ అధిక దిగుబడి వస్తుందని భూసారం పెరుగుతుందని ఎలాంటి తెగుళ్లు రాకుండా, తక్కువ ఖర్చులతో ఎక్కువ రాబడి వస్తుందని విన్ మార్క్ జిల్లా అధ్యక్షులు బిజ్జ శ్రీనివాసరావు వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా శు క్రవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలోని కాలం వెంకన్నకు చెందిన సేంద్రియ ఎరువుల మందుల షాపును ప్రారంభించారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమానికి రైతుల అధిక సంఖ్యలో పాల్గొని సమావేశంలో వ్యవసాయ మెలకువలను పద్ధతులను సేంద్రియ ఎరువుల పట్ల అవగాహనను పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)**– స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద 48వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 2వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడిసాయిబాబ దేవాలయం, డ్రైవర్స్ కాలనీ, గుర్రాలచెర్వు సమీపంలో స్వయంభుగా వెలసిన కనకదుర్గమ్మ ఆలయం వద్ద, రామాలయం, మద్దిరావమ్మగుడి సెంటర్‌ల వద్ద దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. అమ్మవార్లు వివిద రూపాలలో దర్శనమివ్వగా భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం పలుచోట్ల బతుకమ్మ వేడుకలను జరిపారు. మహిళలు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద ఆడిపాడారు. అనంతరం వాటిని ఊరేగింపుగా తీసుకువెళ్ళి నిమజ్జనం చేశారు.

## మిషన్ భగీరథ అపరేటర్లకు శిక్షణా తరగతులు

### శిక్షణలోని అంశాలు తప్పకుండా పాటించాలి

### డిపిఓ చంద్రమౌళి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – మండల పరిషత్ కార్యాలయంలో (ఆర్ డబ్ల్యు ఎస్) గ్రామీణ మంచి నీటి సరఫరా సహాయకులు(ఆపరేటర్)లకు శిక్షణా తరగతులు నాలుగు రోజుల పాటు ఇవ్వనున్నారు. శుక్రవారం జరిగిన శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్న డిపిఓ చంద్రమౌళి, డిఎల్పిఓ రమణరావు, మిషన్ భగీరథ డీఈ శివయ్య పాల్గొన్నారు. శిక్షణా తరగతులను ఉద్దేశించి డిపిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మంచినీటిని సంవృద్ధిగా అందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆపరేటర్ లు శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను నేర్చుకుని గ్రామాల్లో స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంక్ ఎగువకు నీరు అందించే పైపులు మరమ్మత్తులకు గురైతే ఆపరేటర్ లు క్షేత్ర స్థాయిలో వాటిని మరమ్మత్తులు చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలకు మంచి నీళ్లు సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి, ఎంపిఓ తులసిరామ్ పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలి

### ఖాళీ స్థలం ఇచ్చిన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జె రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక కూలీ లైన్లో జరిగిన శాఖ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా ధనంతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వదిలి పెట్టకుండా ఇంటి నిర్మాణం పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. ఇళ్ల స్థలం లేని పేదలకు ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్ల కొరత వేధిస్తోందని పేదలకు సర్కారు వైద్యం సక్రమంగా అందడం లేదని డాక్టర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న, ఎస్ లక్ష్మి, నాయకులు మీనా, నర్సయ్య, రాజేశ్వరి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ : అజ్మీరా సురేష్ నాయక్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మపండుగ అని ఎన్ఎస్‌యూఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ అన్నారు. శుక్రవారం ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. తీరొక్క రకాల పూవులను తీసుకువచ్చి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మలను తయారు చేశారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడి ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి టిపిసిసి సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి పాల్గొని వారు మాట్లాడుతు తెలంగాణలో బతుకమ్మ పండుగ సంప్రదాయంగా వస్తున్న ఒక గొప్ప సంస్కృతి అని కొనియాడారు. బతుకమ్మలో తెలంగాణ పల్లె జీవితం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తంగేళ్ల లక్ష్మణ్ 29వ వార్డు కౌన్సిలర్ ,కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్ , జినుగు అరుణ్, లావుడియా గౌతమ్, రాచకొండ సాయి, కాటి సందీప్, మోహిన్, తరుణ్, షేక్ జాను, తదితరులు పాల్గొన్నారు.

# సాటి మనుషులకు సహాయం చేయడమే నిజమైన దైవ భక్తి

### జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సాటి మనుషులకు హాని కలిగించకుండా, వారి సుఖసంతోషాల కోసం కృషి చేయడమే నిజమైన దైవ భక్తి అని జమాతే ఇస్లామీ హింద్ రుద్రం పూర్, రామవరం శాఖ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా స్థానిక 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని "మస్జిద్ ఏ ఆలి "లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "నేల పై ఉన్న వారిని కరుణించు, నింగి లో ఉన్న వాడు నిన్ను కరుణిస్తాడు", "సాటి మనిషిని కష్టాల్లో అదుకుంటే దైవం మీ కష్టాలు దూరం చేస్తాడు" అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన బోధనలు ప్రతి ఒక్కరూ పాటిస్తే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరిస్తాయని అన్నారు. వితంతువుల, అనాథల, అగత్య పరుల, సేవ రాత్రంతా నమాజ్, పగలంతా ఉపవాసం పాటించేవారు, ధర్మ స్థాపన కోసం దైవ మార్గం లో ప్రాణాలు అర్పించిన వారితో సమానంగా అని ప్రవక్త ముహమ్మద్ తెలిపారని కనుక మానవ సేవయే నిజమైన మాదవ సేవ అని గ్రహించి సమాజ సేవకు నడుము బోధించాలని కోరారు. చెడులకు దూరంగా ఉంటూ సమాజం లో మంచిని పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదే నిజమయిన ఆరాధన, దైవభక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మసీదు అధ్యక్షుడు బాబా, సెక్రెటరీ మస్తాన్, జావిద్, అఫ్జల్, అఫ్నాన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా లెవెల్ కబడ్డీ ,బాల్ బ్యాట్మింటన్ పోటీలు ప్రారంభం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఏరియా లెవెల్ కబడ్డీ , బాల్ బ్యాట్మింటన్ పోటీలను డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు కంపెనీ లెవెల్ లోనే కాకుండా కోల్ ఇండియా లెవెల్ కూడా పతకాలు సాదించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం కబడ్డీ,బాల్ బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ బాల్ బ్యాట్మింటన్ పోటీలలో కొత్తగూడెం ఏరియా టీమ్ పై కార్పొరేట్ టీమ్ విజేతగా కబడ్డీ పోటీలలో కొత్తగూడెం ఏరియా విజేతగా నిలిచింది. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 22 , 23 తేదీలలో ఆర్జి-1 ఏరియా లో జరిగే కంపెనీ లెవెల్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ టి. శ్రీనివాస రావు , గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పీతాంబర రావు, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కొ-ఆర్డినటర్ ఏ.వి.రమేష్, కబడ్డీ, బాల్ బ్యాట్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# పండుగలోపే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

### జీఎం పర్సనల్ కు సిఐటియు వినతి



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ దసరా పండుగ లోపే వేతనాలు చెల్లింపు పూర్తి చేయాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఎస్సీ కేఎస్– సిఐటియు ఆధ్వర్యంలో సింగరేణి జిఎం పర్సనల్ కవితా నాయుడుకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పండుగ రోజు కార్మికుల పస్తులు ఉండకుండా అందరికీ 7వ తేదీ లోపు వేతనాల చెల్లింపును పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. .జిఎం పర్సనల్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్లు అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు జిఎం పర్సనల్ కోరారు. ప్రతినెల 15వ తేదీ తర్వాతనే వేతనాల చెల్లింపు జరుగుతుందని కొన్ని ఏరియాలలో మరుసటి నెల వేతనాలు చెల్లిస్తున్నారని ఫలితంగా కాంట్రాక్ట్ కార్మికులు కుటుంబ పోషణ గడవటం కష్టమవుతుందని సిఐటియు నేతలు జిఎం పర్సనల్ దృష్టికి తీసుకెళ్లారు. 2023 ఆగస్టు ఆగస్టు నెల నుండి 2024 ఆగస్టు నెల మధ్యలో ఆలస్యంగా కార్మికులకు చెల్లించిన వేతనాలు వివరాలను వినతిపత్రంతో జత చేసి జిఎం పర్సనల్ కు వివరించారు. సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఏడో తేదీ లోపే ప్రతినెల వేతనాలు చెల్లించే విధంగా సింగరేణి సిఎన్, ఎండి ఆదేశాలు జారీ చేసి వాటిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎస్సీ కేఎస్ -సిఐటియు విజ్ఞప్తి చేసింది. ఎస్సీ కేఎస్ సిఐటియు వినతి పత్రంపై స్పందించిన జిఎం పర్సనల్ కవిత నాయుడు పండగ లోపే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అందుకు అనుగుణంగా అన్ని విభాగాల అధికారులకు, కాంట్రాక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, పండుగ రోజు కార్మికులందరికీ వేతనాలు అందించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జీఎం పర్సనల్ ని కలిసిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి ఎస్సీ కేఎస్ రాష్ట్ర కోశాధికారి సూరం ఐలయ్య, ఎస్సీ కేఎస్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు జి శ్యాం కుమార్, డి వీరన్న తదితరులు ఉన్నారు.

# గుండెపుడిలో నవరాత్రి ఉత్సవాలు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని గాయత్రి దేవి రూపంలో అలంకరించారు. సాయంకాలం పూజా కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొని బతకమ్మ లను సుందరంగా అలంకరించి ఆడిపాడారు. గ్రామ పెద్దలు కాళ్ళూరు వెంకటేశ్వరరావు, గాదె కృష్ణయ్య ,జవాజి వీర రాఘవులు, దుద్దుకూరి శ్రీనివాసరావు, వేల్పుల గోపాలకృష్ణ, చిలుకూరి శ్రీనివాసరావు, దొప్ప సత్యం, కంచర్ల హరీష్, తూము భరత్ పాల్గొన్నారు.



# ఆడ బిడ్డల వివాహాలకు అండగా కల్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ : కౌన్సిలర్ రుక్మాంగధర్



**కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** మున్సిపాలిటీ పరిధిలో కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేతులమీదుగా లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా 35 వార్డ్‌లో లబ్ధిదారికే షాది ముబారక్ చెక్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. అనంతరం 35 వార్డ్ కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ అండగా నిలుస్తుందన్నారు. ఆడ బిడ్డలకు వివాహాలు చేయలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ ఆసరాగా నిలుస్తుందని, ఆడపిల్ల జీవితాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు.

# సి అండ్ ఎండీ ని కలిసిన ఐఎన్టీయూసీ బృందం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** విదేశాలకు వెళ్లి తిరిగి స్వదేశమునకు వచ్చిన సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ బలరాం నాయక్ ని ఐఎన్టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జేవిఆర్ ఓసి, జేవిఆర్ సి హెచ్ పి, కిష్టారం ఓసి ఐఎన్టీయూసీ బృందం, తదితరులు ఉన్నారు.

# పివి కాలనీలో సమస్యలను పరిష్కరించండి

### ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ నేతృత్వం లో ఏరియా జనరల్ మేనేజర్ ని ఐఎన్ టియుసి నాయకులు శుక్రవారం కలిసి పివి కాలనీ లో సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై జనరల్ మేనేజర్ సానుకూలం గా స్పందించి పివి కాలనీలో కమ్యూనిటీ హాలు, సెక్యూరిటీ, ఓవర్ హెడ్ లైటింగ్, ఇతర మౌలిక వసతులు అతి త్వరలో మెరుగు పరుస్తానని హామీ ఇచ్చారు. పిఓ ప్రహ్లాద్ కి వెంటనే పూర్తి చేయాలని జిఎం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్, రామారావు, నాగేశ్వర రావు, బాలాజీ, కోటేశ్వర రావు, సమ్మయ్య, కుమార్, రాజేశ్వరరావు, మురళి, యూసుఫ్, అంబ్రోస్ ,శ్రీధర్, దేవిద్రాజు, కాజా భాష,రహిమాన్, ఐఎన్ టియుసి నాయకులు పాల్గొన్నారు.